Andhra Jyoti, Vijayawada. Regd. No. H. 543 ఉదయం ★★ Telephone: 1343

చందారేట్లు
	కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు	మిగతా వారికి
ఒక నెలకు	2.50	2.75
మూడు నెలలకు	7.25	8.00
ఆరు నెలలకు	15.50	16.00
సంవత్సరానికి	31.00	32.00
మేనేజర్ సర్క్యులేషన్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 534, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రూఫ్ బ్లాకులు
అతిలోప, క్రమ బ్లాకులు
సులభంతో చేయివ్యగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 534, విజయవాడ-2

సంపుటి 6 సంచిక 34 | విజయవాడ, ఆగస్టు 3, 1965 మంగళవారం | 6 పేజీలు :: 8 పైసలు

పొలం ప్రాతిపదికపై రైతులకు ఎరువుల పంపిణీకి ఏర్పాటు

వ్యవసాయ విస్తరణ శాఖాధికారి, గ్రామసేవక్ సిఫారసుల ఆధారంగా ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వు

అసెంబ్లీలో మంత్రి శ్రీ బలరామరెడ్డి ప్రకటన

పది రోజులలో కనీసం లక్షటన్నుల ఎరువులను సరఫరా చేయవలసిందిగా కేంద్రానికి అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 2—

రాష్ట్రానికి ఎరువులు ఏ మేరకు లభించినా వాటిని రైతులకు వారికిగల పొలం ప్రాతిపదికపై పంపిణీ చేయగలమని వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ సైదేవి లక్ష్మణస్వామి ప్రతిపాదించిన వాయిదా తీర్మానానికి మంత్రి సమాధానం చెబుతూ వహకార సంఘాల ఎరువులను విస్తరించేటప్పుడు మాత్రమేనని, తమకు తాముగా ఎరువులను పంపిణీ చేయజాలరని వివరించారు. ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ఎరువులను వ్యవసాయ విస్తరణ శాఖోద్యోగి, గ్రామ సేవకులు చేసిన సిఫారసుల ప్రాతిపదికగా ఎరువులను వహకార సంఘాల పంపిణీ చేస్తాయని మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ ఉద్యోగులు గ్రామ సేవకుల ఒక్కొక్క రైతుకుగల పొలాన్ని ప్రాతిపదికగా తీసుకొని సిఫారసులు చేస్తారని ఆయన వివరించారు.

కడచిన నాలుగు సంవత్సరాలకంటె ఈ ఏడాది అదనంగా అరు లక్షల టన్నుల ఎరువులు సరఫరా చేయవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరినదని మంత్రి చెప్పారు.

రాష్ట్రానికి 1961-62 లో		2 34 441 టన్నులు.
1962-63 లో		3 67 845 టన్నులు.
1963-64 లో		4.12 800 టన్నుల ఎరువులు సరఫరా అయినవని మంత్రి చెప్పారు.

అయితే ఈ ఏడాది జూలైతో ముగిసే ఆరుమాసాలకు రెండు లక్షల 94 వేల టన్నుల ఎరువులు సరఫరా చేయవలసిందిగా కోరగా 32 వేల టన్నులు మాత్రమే వచ్చినవని ఆయన వివరించారు.

శ్రీ బలరామరెడ్డి ఇంకా తెలిపారు: "స్థానికంగా నల్లగొండ ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేసే సూపర్ ఫాస్ఫేట్ ముడిపదార్థం-పైరైట్ లభ్యంకాని కారణంగా ఈ ఏడాది లభ్యం కాలేదని కేంద్రానికి తెలియజేశాము (పల్వరైజ్ విదేశాలనుంచే దిగుమతి చేసుకోవలసివుంది) ఈ ఫ్యాక్టరీలకు ముడిపదార్థం అందజేయవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించింది.

"వర్షాలు ఆలస్యం కావడంవల్ల నాట్లు నెలరోజులపాటు ఆలస్యంగా పడినవని, నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఉత్పత్తి సాధనకు ఎరువులు అవసరమని కూడా కేంద్రానికి తెలియజేశాము. ఎరువుల కొరతవల్ల నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఉత్పత్తి జరగని పక్షంలో పొలంగల రాష్ట్రాలకు మిగులు ధాన్యాన్ని సరఫరా చేయలేమన్న భయాన్ని కూడా కేంద్రానికి తెలియజేశాము. ఈ పరిస్థితి ఇబ్బందికరంగా పరిణమించిందని మేము సూచించాము."

"రైతులకు ఎకరానికి 40 నుంచి 50 పౌండ్ల వరకు ఎరువులు అవసరంకాగా ఎకరానికి రెండు కిలో ఎరువులు కూడా దొరికేపరిస్థితి ప్రస్తుతం లేదు"

ఎరువుల బ్లాక్ మార్కెటింగ్

ఎరువులలో బ్లాక్ మార్కెటింగ్ జరిగితే దానికి వహకార సంఘాలుగాని, రైతులుగాని బాధ్యులని మంత్రి వివరించారు. అందువల్ల రైతులకు వహకార సంఘాల సరఫరా ఎరువులను కేటాయించకుండా చూడడానికి వ్యవసాయ విస్తరణ శాఖోద్యోగిగ్రామ సేవకుని సిఫారసులపై ఎరువులను పంపిణీ చేయవలసిందిగా అడిగేందుకు జరుగుతున్నదని ఆయన అన్నారు.

ఇతర రాష్ట్రాలకు ఏ ప్రాతిపదికపై ఎరువులను కేటాయిస్తున్నది తెలపవలసిందిగా కేంద్రాన్ని కోరామని శ్రీ బలరామరెడ్డి చెప్పారు. ఎరువుల సరఫరాకు సంబంధించిన పంపిణీ విధానాన్ని గురించి దానితో సంబంధం గల అధికారులలో ముఖ్యమంత్రి చర్చించి పంపుతారని ఆయన అన్నారు.

రానున్న పది రోజులలో కనీసం లక్ష టన్నుల ఎరువులు

రాష్ట్రంలో ఆహారోత్పత్తి దెబ్బ తినకుండా వుండాలంటే వచ్చే పది రోజులలో కనీసం లక్ష టన్నుల ఎరువులను సరఫరా చేయవలసిందిగా కేంద్రాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు. ఎరువుల కొరతవల్ల ఈ ఏడాది ఆశించిన ఫలితాలు రాకపోవచ్చునని, తమకు తాముగా ఎరువులను పంపిణీ చేయజాలరని వివరించారు. ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ఎరువులను వ్యవసాయ విస్తరణ శాఖోద్యోగి, గ్రామ సేవకులు చేసిన సిఫారసుల ప్రాతిపదికగా ఎరువులను వహకార సంఘాల పంపిణీ చేస్తాయని మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ ఉద్యోగులు గ్రామ సేవకుల ఒక్కొక్క రైతుకుగల పొలాన్ని ప్రాతిపదికగా తీసుకొని సిఫారసులు చేస్తారని ఆయన వివరించారు.

దుర్గతిపాలైన ఉత్తమ సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2—ఒక అమవతి భవన నిర్మాణ సంకల్పం ఎటి దుర్గతిపాలైంది నేడు కాపవ సభలో విదితమైంది.

తూర్పుగోదావరి జిల్లా పల్లవరం తాలూకాలోని రాజావమ్మంగిగ్రామంలో అమవతి భవన నిర్మాణానికి 1961-62లో ప్రభుత్వం 76,000 రూపాయలను మంజూరుచేసింది.

ఆ గ్రామం ఏజెన్సీ ప్రాంతంలోనిది. ఈ పని నిర్వహించడానికి అక్కడ ఎస్కార్ పెండర్ పెట్టలేదు. అందుచేత మంజూరైన నిధికి కాలదోషం పట్టింది.

మరుసటి సంవత్సరం అవసరాన్ని ప్రభుత్వం చేపట్టకోరగా ప్లానింగ్ కమిషన్ అందుకు వ్యతిరేకించింది. అంతటితో ప్రభుత్వం ఆ కృషిని విరమించింది

వాతావరణం

మద్రాసు, ఆగస్టు 2— రానున్న 48 గంటలవరకు వాతావరణ సూచన: ఆంధ్రప్రదేశ్‌లోని కొన్నిచోట్ల శీతకపాటి జల్లులు మొదలుకొని ఒకమోస్తరు వర్షం పడవచ్చు.

మునిసిపల్ సిబ్బందికి పెన్షన్ పథకం వర్తింపు

ప్రతిపాదన పరిశీలనలో కలదని అసెంబ్లీలో న్యాయశాఖ మంత్రి వెల్లడి

హౌసింగ్‌బోర్డు కేటాయింపులలో అక్రమాలు జరిగితే విచారణ జరిపించగలమని హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 2—

మునిసిపల్ ఉద్యోగులకు పెన్షన్ పథకాన్ని విస్తరింపజేసే ప్రతిపాదనను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని నేడు అసెంబ్లీలో న్యాయశాఖ మంత్రి శ్రీ వి. వి. నరసింహారావు తెలియజేశారు

హైదరాబాద్‌లోని ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయం వచ్చినప్పుడు ఈ మెషీన్‌ల నిరుపయోగస్థితిపై శాసనసభ్యులు ప్రశ్నించారు. తన వివేచికను ఈ నెల ఆఖరులోగా సమర్పించగలరని తాత్సారపుల్లు శ్రీ ఎన్. వేమయ్యకు ఆర్థిక మంత్రి చెప్పారు.

మరొక ప్రశ్నకు మంత్రి ఇచ్చిన సమాధానంగల లినోటైప్ మెషీన్‌లు. రెండు ఇంటర్‌టైప్ మెషీన్‌లు సరాసరి 1956 నుంచి, 1964 వరకు మాత్రమే లభించడం పోవడంవల్ల వృథాగావున్నవని, లినోటైప్‌ను చురుగ్గా ఉపయోగించడానికి నీలంలో లేదా విచారణ జరపవలసిందిగా ప్రత్యేకాధికారిని కోరామని, ఆంధ్ర వాణిజ్య మద్రాసు సంస్థ నిపుణులు పరిశీలించి సలహా ఇచ్చారని ఆయన అన్నారు.

హౌసింగ్ బోర్డునే ఇళ్ళ కేటాయింపు

ఒకే కుటుంబంలోని వ్యక్తులకు ఇళ్ళ కేటాయింపు ఎక్కువ ఇళ్ళను కేటాయించడం జరిగితే హౌసింగ్ బోర్డు విచారణ జరిపి సంబంధులకు నిరుద్దంగా ఇచ్చిన ఇళ్ళ కేటాయింపులను రద్దుచేయగలదని న్యాయశాఖమంత్రి నేడు అసెంబ్లీలో హామీ ఇచ్చారు.

శ్రీ వి. రాజగోపాలనాయుడు మరి

(మిగతా 3 వ పేజీలో)

ప్రధాని శాస్త్రి ప్రెసిడెంట్ టిటోతో కలిసి బెల్‌గ్రేడ్ వీధులలో టాపులేని కారులో వెడుతున్నప్పుడు ప్రజలు హర్షధ్వానాలు చేస్తున్నప్పటి చిత్రం

ఇండో-పాక్ వివాదం పరిష్కారానికి ఢిల్లీ అడ్డుపడుతున్నదట

—అయూబ్‌ఖాన్ ఆరోపణలు

రావల్పిండి, ఆగస్టు 2—

రాన్ ఆఫ్ కచ్ ఒప్పందం ఇండియా, పాకిస్తాన్‌ల మధ్యగల అన్ని వివాదాల పరిష్కారానికి దారితీయగలదన్న ఆశలు ఇండియా చర్యలవల్ల సన్నగిల్లినవని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిన్న రేడియోలో మాట్లాడుతూ కాశ్మీర్‌లో యుద్ధ విరమణరేఖ వెంబడి ఇండియా తరచుగా ఉల్లంఘిస్తున్నదని, కాశ్మీర్‌లో ఇండియా దమన నీతిని అవలంబిస్తున్నదని ఆరోపించారు.

భారత రాజకీయజ్ఞులు చేస్తున్నదల్లా ఒక్కసారి తిరస్కరించిన నిర్యుద్ధ నంది ప్రతిపాదనను పదేపదే సూచించడం ఒక్కటేనని ఆయన అన్నారు.

అనర్థకృతంగావున్న వివాదాల పరిష్కారానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడంలో అట్టి నిర్యుద్ధ ఒప్పందానికి మనము అంగీకరించగలమని భారతీయ నాయకులు ఎలాఅన్నప్పటికీ ఇండియా తన ధోరణిని మార్చుకోవడంలేదని ఆయన ప్రశ్నించారు.

పాకిస్తాన్ ఎల్లప్పుడూ ఇండియాతో శాంతిని, స్నేహాన్ని కోరుకున్నదని, తమ ప్రభుత్వ విదేశాంగ విధానంలో ఇది అత్యంత ప్రధానమైనదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అన్నారు.

ఒప్పందాలను గౌరవించడానికి భారత నాయకులు అంగీకరించనందువల్ల మైత్రికోసం పాకిస్తాన్ చేస్తున్న కృషి విఫలమైనదని ఆయన చెప్పారు.

తమ విధానాలను పశ్చిమదేశాలు సరిగా అర్థం చేసుకొనలేదట

అయూబ్‌ఖాన్ ఆరోపణ

రావల్పిండి, ఆగస్టు 2— ఆసియాలో పాకిస్తాన్ విధానాన్ని పశ్చిమ దేశాలలో కొన్ని మిత్రరాజ్యాలు పూర్తిగా అవగాహన చేసుకొనలేకపోవడం విచారకరమని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిన్న పేర్కొన్నారు.

నిన్న రేడియోలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారాన్ని కాపాడుకొనడం తమ విదేశాంగ విధానంలో ప్రధానమైన అంశమని ఆయన అన్నారు.

"మా మిత్రులతో మాకుగల ఒప్పందాలను గౌరవిస్తాము. అలాంటి గౌరవాన్నే వారి నుంచి మేము ఆశిస్తాము. అమెరికాతో మన సంబంధాలు చిక్కులకు దారితీశాయి. దానికి కారణం మనతో మూడుగా సంప్రదించకుండా ఇండియాకు అమెరికా అయుధసహాయం చేయడమే

"అంగీకరించకుండా ఇండియాకు పెద్దఎత్తున ఆయుధసహాయం చేయడానికి అవకాశమిచ్చే దీర్ఘకాలిక ఒప్పందాన్ని అమెరికా కుదుర్చుకొన్నది.

"ఇండియాకు అమెరికా ఆయుధ సహాయంవల్ల మేము వెలిబుచ్చిన ఆందోళన పరిహరించుకుమైనదేనని తర్వాత రుజువైనది. గడచిన మూడు మాసాలుగానైన పరిహద్దులు పొడవునా ఇండియా పెద్దఎత్తునసైనికులను కేంద్రీకరించింది." అని అయూబ్ ఆరోపించారు.

పాకిస్తాన్‌కు సహాయాన్ని వాయిదావేయవలసిందిగా అమెరికా ప్రభుత్వం ప్రవంద్యాంగీని కోరినట్లు వస్తున్నవి మంచి తనకు దర్శనమాత్రం లేదని అయూబ్ చెప్పారు.

అమెరికన్ కాంగ్రెస్‌లో దానికి సంబంధించిన కార్యక్రమాలు పూర్తికాకపోవడమే ఇందుకు కారణమని అమెరికా చెప్పినట్లు అయన అన్నారు. కాంగ్రెసు అధికార ముద్ర చేయకముందే ఇండియాకు సహాయం చేయగలమని వాగ్దానం చేయడానికి ఇవేమీ అడ్డురాలేవని అయన అన్నారు.

ఆర్థిక సహాయాన్ని రాజకీయంగా ఇతరులపై ఆధారపడడానికి సంబంధంలేదని తాను లోగడ వ్యక్తపరచినట్లు అయూబ్ చెప్పారు. పాకిస్తాన్ మిత్రులతోపాటు ఎక్కడ నుంచైనాసరి కాని యాచనలతోపాటు కాదని అయూబ్‌ఖాన్ అన్నారు.

హైదరాబాద్‌లో డిసెంబర్ నాటికి రేషనింగ్

ఢిల్లీనుంచి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 2—

హైదరాబాద్ నగరంలో (అంటనగరాలలో) డిసెంబర్ ఆఖరులోగా చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెడతారని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ఢిల్లీ నుంచి తిరిగి వచ్చినవెంటనే పత్రికావిలేకరులకు తెలియచేశారు.

ప్రథమదశలో ఒక్క హైదరాబాద్ నగరంలో మాత్రమే రేషనింగ్ ప్రవేశపెడతారు. ప్రతివ్యక్తికి రోజుకు ఎనిమిది ఔన్సుల బియ్యం, నాలుగు ఔన్సుల గోధుమలు ఇస్తారు. పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తుంది. డిసెంబర్‌కు ముందుగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి అవుతాయి.

పంపిణీకి సంబంధించిన మొత్తం వ్యయాన్ని, నగర పౌరులేలలో కావలసిన చర్యలను కేంద్రమే పూర్తిచేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఢిల్లీలో జరిగిన పథకం సమావేశంలో ప్రతి రాష్ట్రం ఆహార పదార్థాల విషయంలో ప్రత్యేక జోన్‌గా ఉన్న ఎడ్డతి విధి కొనసాగించాలన్న తన వాదాన్ని అంగీకరించినందుకు ముఖ్యమంత్రి హర్షాన్ని వెలిబుచ్చారు. ప్రస్తుతం పేర్కొనబడిన ఇబ్బంది లేదన్నారు తగిన ధరల విషయంలో సైతం తమకు హామీ ఉందన్నారు. పంపిణీ నే చిక్కులు లేవన్నారు

ఆహారధాన్యాల విషయంలో నిబంధనలు ఉల్లంఘించిన వారు పై జరిమానాలు విధిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. వారిపై చర్య తీసుకొనే విధానాలను రూపొందించి అమలు చేస్తారు. ఈ దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ కలెక్టర్లకు అప్పగించాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ప్రస్తుతం ఆహారధాన్యాల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చాలా తక్కువ రకం జరిమానాలను విధిస్తున్నారని ఆయన అన్నారు.

ఎరువుల విషయంలో కొరత వస్తేకి గురైనట్లు సంబంధించిన అంశాలలో తాను చర్చించానని ముఖ్యమంత్రి తెలియజేశారు

ఓడరేవులలో ఓడలనుంచి సరకు దిగుమతి చేసికొనిన వెంటనే మళ్ళీ ఎరువులను సరఫరా చేస్తామని ఆయనకు వారు హామీ ఇచ్చారు. సరకు చేరింది.

ఓడలనుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొన్న తరువాత ఎరువులను దిగుమతి చేస్తాము.

వృద్ధాప్య భత్యం

త్వరితంగా అందేటట్టు తగు చర్యలు గైకొనాలని మంత్రిణికి స్పీకర్ ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2—

అసెంబ్లీ ప్రస్తుత సమావేశం ముగిసేలోపుగా కడచిన జూన్ నెలాఖరు వరకు వృద్ధాప్య భత్యం కోసం దరఖాస్తులు పెట్టుకొన్నవారికి దాన్ని చెల్లించేటట్టు చూడవలసిందిగా స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి పద్మజాక్షిని అభ్యర్థించారు.

దరఖాస్తులు జారీచేశాము, ఎంత మంజూరు చేసినది, ఎంతమందికి ఇచ్చినది వివరాలను వరకు అందజేయాలనికూడా ఆయన కోరారు. దరఖాస్తులను పరిశీలించి, వారికి భత్యాన్ని ఇవ్వడంలో జాప్యానికి కారణమైన ఉద్యోగులపై తగిన చర్య తీసుకొనాలనికూడా స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి మంత్రిణిని కోరారు.

హైదరాబాద్ నగరంలో వృద్ధాప్య భత్యాన్ని ఇవ్వడంలో జాప్యం జరుగుతున్నదని ప్రతిపక్షం ఐ కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ. రామదేవ్ ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానంపై తోక్కం చేసుకొంటూ స్పీకర్ పైవిధంగా పేర్కొన్నారు.

ఈ జాప్యం హైదరాబాద్‌లోనే గాక మొత్తం రాష్ట్రంలోనే కలదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నిర్ణయం చేశారు.

కేటాయించిన మొత్తంలోనే ఎక్కువ అప్లికేషన్లు వచ్చినవని, అందువల్ల ఇటీవల అదనంగా నిధులు కేటాయించామని శ్రీమతి పద్మజాక్షి చెప్పారు. హైదరాబాద్ కలెక్టర్‌కు పంపిన దాదాపు అరువందల దరఖాస్తులు విజిలెన్స్ కమిషన్ పరిశీలనకు వెళ్ళినవని, అందువల్ల ఈ జాప్యం జరిగినదని శ్రీమతి పద్మజాక్షి చెప్పారు.

మద్రాసులో అరెస్టులు

మద్రాసు, ఆగస్టు 2— రాష్ట్రశాసనసభ సమావేశమయ్యే సెక్రటేరియట్ దగ్గరలో ఏ విధమైన సభలూగాక, ఊరేగింపులూగాని జరపగూడదని జారీచేసిన ఆజ్ఞలను ఉల్లంఘించిన పలితంగా మద్రాసు సిటీపోలీసులు నేటి వరకు 30 మందిని నిర్బంధంలోకి తీసుకుంది.

కమ్యూనిస్టుపార్టీ డిపెక్యూలవిరుదలకోసం మద్రాసు గానక సభకు ఊరేగింపు లేకుండా లేని ఒప్పందాన్ని ఆధారం చేసుకొని ఈ ఏర్పాట్లు జారీ చేయబడింది.

వియత్నాం సమస్య

రాజకీయ పరిష్కారంపై ఉగాండా ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 2— ఉగాండా ప్రధాని డాక్టర్ మిల్టన్ ఒబోటే బొంబాయి నుంచి నేడిక్కడకు వచ్చారు.

పాలం విమానాశ్రయంలో డాక్టర్ ఒబోటేకు ప్రధాని శ్రీ శాస్త్రి, విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ ఢిల్లీ మేయరు శ్రీ సూరజ్‌ప్రకాశ్ అహమ్మద్ మహమ్మదీయ స్వాగతం మిచ్చారు.

డాక్టర్ ఒబోటే ఇటీవల మాస్కో, పెకింగ్, లండన్‌లను సందర్శించారు. డాక్టర్ ఒబోటే వ్యక్తులవారితో మాట్లాడుతూ, వియత్నామ్ సంక్షోభం మరికొంత కాలంపాటు కొనసాగవచ్చునని, కాని తుదకు ఈ సమస్య మైనిక చర్యల ద్వారాగాక, రాజకీయంగానే పరిష్కరించవలసి వున్నదని చెప్పారు.

సమస్యను పెకింగ్, లండన్‌లను కూడా ఇటీవల సందర్శించి అక్కడి నాయకులతో చర్చించి వచ్చిన ఈ చర్యలను బట్టి వియత్నామ్ సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని సాధించే అవకాశాలు కలవని తాను అభిప్రాయ పడ్డానని డాక్టర్ ఒబోటే పేర్కొన్నారు.

ఆఫ్రికాలో "పోర్చుగల్" గురించి మాట్లాడుతూ చైనావారి సందేశమేమిటని ఒక విలేకరి ప్రశ్నించగా ఒబోటే సమాధానమిస్తూ ఈ సమస్యపై తన విధానాన్ని విలేకరించి ప్రకటనలు త్వరలో రాగలవని చైనీస్ నాయకులు తనతో చెప్పారని అంటుచేశారు అప్రకటనలు వచ్చేవరకు వేచి వుండడం సముచితమని అన్నారు.

ప్రధానమంత్రితో శ్రీ నందా భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 2— కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న ఇక్కడ ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకుని వివిధ సమస్యలపై చర్చించారు.

కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కూడా ప్రధాని మంత్రిని కలుసుకుని సంప్రదించారు.

1965 ఆగస్టు 3 మంగళవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
శ్రావణ శుద్ధ సప్తమి
సప్తమి: రా॥ 11.16
చిత్త: సా॥ 1.55
వర్జ్యం రా॥ 7.40 నుంచి 9.18 వరకు
• • • •
1965 ఆగస్టు 4 బుధవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
శ్రావణ శుద్ధ అష్టమి
అష్టమి: రా॥ 11.30
స్వాతి: సా॥ 2.32
వర్జ్యం: రా॥ 8.22 నుంచి 10.04 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

రేషనింగ్

కొన్ని నెలలపాటు తీవ్రమైన తర్జన భర్జన జరిగిన తరువాత ఎట్టకేలకు సాహసోపేతమైన నిర్ణయం జరిగింది. రేషనింగును భారీయెత్తున ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రుల సంఘం నిర్ణయించింది.

లక్ష-లక్షకు పైగా జనాభా కలిగిన పట్టణాలన్నిటికి ఇది వర్తిస్తుంది. అటువంటి పట్టణాల జన సంఖ్య సుమారు పదికోట్లు వుంటుందని అంచనా. ఇంతమంది జనానికి, అన్ని పట్టణాలకు సప్లయి చేయడం సామాన్య విషయంకాదు. చాలా భారీయెత్తున సిబ్బంది, యంత్రాగం కావలసి వస్తుంది. మనిషికి సగటున రెండున్నర రూపాయల చొప్పున లెక్కకట్టితే మొత్తం 25 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు.

లక్ష జనాభా కలిగిన పట్టణాలకు రేషనింగును పెట్టడానికి మరొక ఏడాది పైగా వ్యవధి పడుతుందట. ఈలోగానే మూడు లక్షల జనాభా కలిగిన పట్టణాలకు దాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయం జరిగింది.

ఇదంతా పట్టబద్ధమైన రేషనింగు. మనిషికి పన్నెండు ఔన్సుల రేషన్ ఇచ్చే పద్ధతిపై దీన్ని ప్రవేశపెడతారట. ఇక చట్టబద్ధంకాని రేషనింగును అయిదువేలనుంచి లక్ష వరకు జనాభా కలిగిన పెద్ద, చిన్న పట్టణాలలో ప్రవేశపెట్టాలని కూడా ఆలోచన జరిగింది.

ఇవన్నీ తుది నిర్ణయాలు కావు. బెంగుళూరులో సమావేశమైన ముఖ్యమంత్రులు నియమించిన కమిటీ ఈ నిర్ణయాలు చేసింది. ఇంకా వీటిని దేశంలోని ముఖ్యమంత్రు లందరు మరల సమావేశమై చర్చించవలసి వుంది. ఆ తరువాత కేంద్ర మంత్రిమండలి తుది నిర్ణయం చేయవలసి వుంది.

అయితే, మొన్న ఢిల్లీలో రెండు రోజులపాటు సమావేశమైన ముఖ్యమంత్రుల సంఘం ఈ నిర్ణయాలను ఏకగ్రీవంగానే చేసింది. ఆ సంఘంలో కొన్ని మిగులు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మరికొన్ని తరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా సభ్యులుగా వున్నారు. మిగులు రాష్ట్రాలు ఇప్పటి వరకు రేషనింగుపట్ల పెద్దగా ఆసక్తి చూపడంలేదు. తరుగు రాష్ట్రాలుమాత్రం కనీసం పెద్ద పట్టణాలలో రేషనింగు అవసరమని భావిస్తున్నాయి. ఇప్పుడు దాదాపు ఏకగ్రీవ నిర్ణయం జరిగింది కనుక, దీన్ని మరి కొద్ది రోజులలో జరిగే విస్తృత సమావేశం కూడా ఆమోదించే అవకాశం వున్నదనే చెప్పవచ్చు. కేంద్ర ప్రభుత్వం ధోరణిబట్టి అది కూడా సుముఖంగానే వున్నట్టు అనుకోవచ్చు.

ఆహారం కొరత పట్టణాలలోనే అధికంగా వున్నది. పండే చోట్లనుంచి పట్టణాలకు వచ్చేవారికి బియ్యంగాని, మరి కటిగాని చేతులు మారి ధరలు పెరిగిపోతున్నాయి: సరకు దొరకడంలేదు. అటు రైతుకు సరైన ధర గిట్టుబాటు కావడం లేదు; ఇటు నివియోగదారుకు సరసమైన ధరకు దొరకడం లేదు. ఈ పరిస్థితి తరుగు రాష్ట్రాలకు, మిగులు రాష్ట్రాలకు సమానంగానే వుంటున్నది.

ప్రభుత్వం నెలకొల్పిన చౌకధరల దుకాణాలవల్ల కూడా ఆశించిన ఫలితాలు చేకూరలేదు. ధరలు అదుపులోకి రాలేదు. ఊహుళా చౌకధరల దుకాణాలను ఎంతగా పెంచినా ఫలితం వుండబోదు. కనుక రేషనింగును ప్రవేశపెట్టి, నిర్ణీత ధరకు, నిర్ణీతమైన ప్రమాణంలో సరకును ప్రజలకు అందజేసే పూచీని ప్రభుత్వం స్వీకరించడం మంచిదే.

అయితే, రేషనింగు మనకు కొత్త కాదు. స్వాతంత్ర్యసిద్ధి తరువాతకూడా సుమారు నాలుగైదేళ్ళపాటు అది కొనసాగింది. దాని బాధలు ప్రజలకు పరిచితమైనవే. నాణ్యమైన సరకు చీకటిబజారులోకి పోగా, నాసిరకం మాత్రమే సప్లయి అయ్యేది. కార్డుల పంపిణీపద్ధ, సరకు పంపిణీ పద్ధ విచ్చలవిడిగా అవినీతి విజృంభించింది. ప్రజలలో విస్తృతంగా బయలుదేరిన అసంతృప్తివల్లనే అప్పటిలో రేషనింగును రద్దుచేయడం జరిగింది. సూత్రప్రాయంగా సమర్థనీయమైనా ఆచరణలో అది ఎన్నో అవక తవకలకు దారితీసింది.

అందుచేత తిరిగి రేషనింగును ప్రవేశపెట్టడానికి ఆలోచన జరుగుతున్నదంటే, ప్రస్తుతపు ఆహార సమస్యను పరిష్కరించడానికి గైకొన్న అన్ని చర్యలు విఫలమవుతూ వుండడమే కారణ మనుకోవాలి. ప్రస్తుత స్థితిలో ఇంతకుమించి మార్గాంతరం లేకపోవడమే కారణ మనుకోవాలి. అందులోని సాధక బాధకాలన్నీ ఆలోచించి, సమర్థంగా సంతృప్తికరంగా అమలుజరపగలమనే విశ్వాసం కలిగిన తరువాతనే ముఖ్యమంత్రుల సంఘం ఈ నిర్ణయానికి వచ్చివుంటుందనికూడా అనుకోవాలి.

జపాన్‌లో పడవ ప్రమాదం: 18 మంది దుర్మరణం

టోక్యో, ఆగస్టు 2— వర్షపు జపాన్‌లోని ఓసాక్ ఆకాశంలో విన్న జరిగిన పడవ ప్రమాదంలో 18 మంది నీటిలోనిగిపోయారు. వారిలో ఐదిపిల్లలు ఎక్కువగా వున్నారు.

ఇంకా ఇద్దరి జాడ తెలియరాలేదు. పడవ ప్రయాణీకుల పూర్తి జాబితా తనవద్ద లేని కారణంగా ఎంతమంది ప్రమాదానికి గురైనారో జపానీస్ నౌకాశ్రయసంస్థవారు ఇదమిత్థంగా చెప్పలేకపోతున్నారు.

ఓసాక్ ఆకాశంలో ఒక ఉగ్రతో విహారపు పడవ ఢీకొనగా ఈ ప్రమాదం జరిగింది. విహారపు నౌకలో మొత్తం 56 మంది ప్రయాణీకులు వున్నారు. వారిలో 26 మంది ఐదిపిల్లలు.

పెన్షన్ పథకం

(4వ పేజీ తరువాయి)

పెన్షనులో వున్నట్టు కనబడ్డాక తర్వాత బ్యాలెట్ పెట్టెలలో లోపం కలదని తెలుసుకొన్నారా?

మంత్రి: ఏ ఒక్క ప్రత్యేక సంఘటన ద్వారాగాని బ్యాలెట్ పెట్టెలోపాన్ని తెలుసుకోవడం ఇదగలేదు.

మరొక అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, బ్యాలెట్ పెట్టెలు అంతకుముందు లేకన్న కారణంగా మునిసిపల్ ఎన్నికలను కాయిదా చేయరని, బ్యాలెట్ పెట్టెలు కొనుగోలు విషయమై గోద్రెజ్ కంపెనీతో ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరపుతున్నదని తెలియజేశారు.

వనితావని

మహిళా మహోదయానికి శాసనాలుచేసిన దోహదం

శాసనాలవల్ల ప్రయోజనం ప్రగతిని సాధించడం. ఈ దృష్టితో ఒక్క శతాబ్దిలోనే మనదేశంలో వచ్చిన శాసనాలు, వాటివల్ల కలిగిన మార్పులు గమనించినట్లయితే అవి ఎంతగా స్త్రీ జనోద్ధరణకు ఉపయోగపడినవో తోడనడుతుంది. 19 వ శతాబ్ది ప్రారంభంలో పీష్వాదనుంది ఉన్నత వర్గీయులో తప్ప సామాన్యస్త్రీకి విద్యనభ్యసించడం కనుమరుగైపోయింది. బహుభార్యాత్వం ప్రబలంగా వుండేది. వర్ణాధిపత్యం వుండేది. ఆర్థికసమానత్వం వుండేదికాదు. కాని, ఈ లోపాలలో పరిస్థితులు నేడు, వేలకు వేలమంది స్త్రీలు పురుషులతోపాటు స్కూళ్ళకు, విశ్వవిద్యాలయాలకు వెళ్ళి చదువుకుంటున్నారు. వివాహ వయస్సులు కొంతవరకు మారినవి. ఆర్థిక స్వాతంత్ర్యం లభించింది. కావలసినంత కలలలోను, వేదాంతశాస్త్రమాలలోను, సాహితీ కళారంగాలలోను, అవేకులు రాణిస్తున్నారు. భారతరాజ్యాంగం (16 వ అధికరణ) స్త్రీ పురుషులకు ఉద్యోగాలలో సమానావకాశాలు గ్యారంటీ చేసింది. ఒక 150 సంవత్సరాల వ్యవధిలో ఇంతటి మార్పు ఎలావచ్చిందంటే, అందుకు తోడ్పడినవి కొంతవరకు శాసనాలే.

అయితే, కేవలం శాసనాలవల్లనే సమస్త సమస్యలూ పరిష్కారమైపోతాయా అని కొందరు ప్రశ్నించవచ్చు. శాసనంవల్ల ప్రయోజనం కొంతవరకే: సమాజంలోని వ్యక్తులకు శాసనాన్ని గౌరవించగలిగినదానే ఆ శాసనం ఉద్దేశించిన మేలు జరగుతుంది. కొన్ని సాంఘిక కట్టుబాట్లు వెనుక దాగివున్న "చెడుగు"మ ప్రజలు అర్థం చేసుకున్నప్పుడే వాటిని అంతమొందించ చేయడానికి తయారయిన శాసనాన్ని ప్రజలు మన్నించ గలుగుతారు.

వివాహ విషయమే తీసుకుందాం. ఇంగ్లీషువారు మన దేశాన్ని పాలిస్తున్న రోజులలో కూడా వివాహ విషయంలో జరిగినట్లుగా వచ్చాయి. ఉదాహరణకు బాల్య వివాహాలను నిషేధిస్తూ కొందరు చట్టం వచ్చింది. కాబట్టి పరిణయిన ప్రకారం జరగలేదు. పైపెచ్చు చట్టం వచ్చినదని భయపడి కొందరు ఉయ్యాలలోపైనుండి పసికందులను వివాహాలు జరిపించారు. 1929 వ సంవత్సరంలో బాల్య వివాహాల నిషేధచట్టం అమోదించబడింది. ఈ చట్టప్రకారం వధువుకు 14 సంవత్సరాలు, వరునకు 18 సంవత్సరాలు వుండాలని నిర్దేశించబడింది. కాని ఇప్పటికీ "అష్టవర్షా భవేత్కన్యా" అంటూ కన్యాపరాలు చదువుతూ, వడేళ్ళ పిల్లను పీటలమీద కూర్చోబెట్టి "నాతివరామి" అని ప్రమాణాలు చేయిస్తూ, సుదీర్ఘకాలం బాల్యవివాహాలు కొందరు జరిపిస్తూనే వున్నారు.

వర్ణాంతర వివాహాలు

అంతర్వర్ణ వివాహాలు చెల్లవని, వధువుల మధ్య జరిగిన వివాహమే న్యాయసమ్మతమైనదని కొంతకాలం ఇండియాలోని కోర్టులన్నీతీర్పులిచ్చాయి. కాని సమాజం, వ్యక్తులు, మారుతున్నకొద్దీ అంతర్వర్ణ వివాహాలు జరుగుతూనే వచ్చాయి. వారి పంతతికి న్యాయం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో 1923వ సంవత్సరంలో అంతర్వర్ణ వివాహాలు కూడా చెల్లుతాయనే చట్టం స్థానం చేయబడినది. అలాగే ఆర్య సామాజికుల కోసం 1937లో "ఆర్యమారేజి వాలిడేషన్ ఆక్టు" ప్రాప్తమయింది. గోత్రం, ప్రవర వగైరా అయినా కూడా వివాహాలు చెల్లుతాయని 1946 లో హిందూ మారేజి డిజబిలిటీస్ రిమూవల్ ఆక్టు" ప్రాప్తమయింది.

ఒకవైపు ఇలా హిందూ ధర్మం ఎన్నో మార్పులకు వహించగలిగినా మరికొన్ని విషయాలలో, ముఖ్యంగా స్త్రీలవల్ల వితాదరణ చూపించనే చెప్పాలి. శాస్త్ర ప్రకారం ఒక పురుషుడు ఒక స్త్రీని భార్యగా కలిగివుండాలి కాని తరతరాలుగా వస్తున్న ఆ ఆచారాన్ని అనుసరించి పురుషుడు రెండు లేక మూడు పెళ్ళాలు చేసుకున్నా చెల్లుబాటు అయింది. కాని, స్త్రీ ఒకేసారి వివాహమాడడానికే అర్హత కలిగివుండేది.

కృతయుగంలో కొన్ని అవివార్య వందర్భాలలో స్త్రీ పునర్వివాహం జరిపించవచ్చునని చెప్పబడింది. కాని అవధరణలో అలాంటి వివాహాలను ఎవరూ జరిపించలేదు. ఒక వేళ జరిపించినా సమాజం గర్హించింది. అందుచేతనే ఏమో, ఈ విషయంలో శాసనాలేవీ రాలేదు.

ధర్మశాస్త్రవేత్తలు "పతి సహగమనం" కొంతకాలం పాటు జరిపించారు. అందరు తరుణ్గ్రహించకపోవడం, దాదాపు కొద్ది కాలంలోనే, ప్రజలలో అసంతృప్తి పెరిగిపోయినదనే తరుణంలోనే, రాజా రామమోహనరాయ్ వంటి పంచ పంచ్కర్తలు ఈ పతి సహగమనానికి వ్యతిరేకంగా ఎంతో కృషిచేశారు. తత్ఫలితంగానే "యాంటీ పతి రెగ్యులేషన్ ఆక్టు" (1827) ప్రాప్తమయింది. చితంతువు అయిన స్త్రీ మరల వివాహం చేసుకునే హక్కులభించింది. శాసన రీత్యా హక్కు లభించినా, ఆచరణలో ఈ చట్టానికి తూతూ అదరణ లభించలేదు పరికాదా వ్యతిరేకతే ఎదురయింది. ఇనుము విడాకులనేవి హిందూ ధర్మశాస్త్రంలో ఎక్కడాలేవు. కొన్ని వర్గాలలో జారత్వప్రకారం జరిపించినా, హిందూ "లా" ప్రకారం స్త్రీ చేసుకునే ద్వితీయ వివాహం గుర్తించబడలేదు. ఒక పురుషునికి ఇద్దరు, నలుగురు భార్యలు వున్నప్పుడు వారిలో నీ ఒక్కరూ నికారణం గురికాకుండా హిందూ మారేజ్ డిజబిలిటీస్ రిమూవల్ ఆక్టు" ప్యాసయింది.

దినవాక్యం

"సమగ్ర ఆంధ్ర నిఘంటువు" ఆవశ్యకత

సమగ్రమైనది అని చెప్పుకొనతగిన నిఘంటువు మనకు తయారుకావాలి. ప్రస్తుత నిఘంటువులలోని పదజాలంలో సూటికి 90 శాతం పదాలు ప్రాచీన గ్రంథాలలో వాడినవే. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రాంతాలలో వాడుకలోవున్న పదజాలం దీనికి సుమారు పదిశాతం వుండవచ్చు. శబ్దనిర్ణయలోకం మంచి గ్రహించతగినదికాదా. లోకంలోని శబ్దరూపాలన్నీ వ్యాకృతమై నియమబద్ధులోకి ఎక్కేంతవరకు రూపకల్పనలో, అర్థంలో అవ్యవస్థ ఉండడం సహజం. ఈనాటి సాహిత్యం ఎక్కువగా వర్తమాన వ్యవహార పదజాలాన్ని గ్రహించేది. ఆ పదజాలానికి మన పరిస్కృత రూపాలు, అర్థాలు నిర్ధారకపోవడం నేటి సాహిత్య వికాసానికి పెద్ద అవరోధం అవుతున్నది.

తెలుగు దేశంలోని మూడు విశ్వవిద్యాలయాలు, సాహిత్య అకాడమీ, ఇతర సమాజ విద్యా సంస్థలు, భాషా సేవకులు అంతా ఏకమై తెలుగువారి నాలుకపైనానే పదజాలాన్నంతా ప్రయోగ పరిశీలనగా సేకరించి, వాటి చరిత్రను, వ్యుత్పత్తిని తేల్చి సమగ్ర నిఘంటువొకటి మనకు పూనుకోవాలి. ఇలాంటి పనికి ఇదివరకే పూనుకున్న కన్నడ మొదలైన భాషలవారికి సంప్రతించి మా అవసరాలకు తగిన ప్రణాళిక ఒకటి నిర్ణయించుకొని ఒక విద్వత్సంపాదక మండలి పర్యవేక్షణలో పండలాది విద్వాంసుల సహకారంతో ఉద్యమం ఆరంభించాలి.

ఈనాడు ఆ మహాకార్యానికి తలపెట్టిన తలపెట్టినవారిలో వగం మంది అంతరించిన తరువాత అయినా ఏ 50 సంవత్సరాలో అయినా— అలాంటి బృహన్నిఘంటువు తెలుగువారికి లభ్యం అయితే ముందు తరాల వారం పడ్డ ఋణమవుతుంది ఒక మహాకార్యం ఈ తరం వారు సాధించినట్లు కాగలదు.

బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు,
తిరుపతి.

• • •

రాయచోటిలో కరువు

కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలలో ఆహార సంక్షోభం ఏర్పడింది. రాయచోటిలో ప్రజలు నిడికెడు బియ్యం దొరకక నానాతిప్పలు పడుతున్నారు. స్త్రీలు, పురుషులు, పిల్లలు బుట్టలు పట్టుకొని బియ్యం కోసం బజార్లవెంబడి తిరుగుతున్నారు. ఇటీవల శేర్ మంచిరకం బియ్యం రు 1.25 లకు లభిస్తూ వుండేది. మొన్నటినుంచి నాసిరకం బియ్యం శేరు 1.62 లకు పట్టణంలో అమ్ముతున్నారు. అదైనా అందరికీ లభించదు.

ఇక్కడ చౌకదుకాణాలేవు వున్నా అంకులో సరుకు వుండదు. ఈ దుర్భర పరిస్థితి ఇలా గానుసాగితే ఆకలిగొన్న ప్రజలలో అరాచకం తలెత్తే అవకాశంలేకపోలేదు. పట్టణాలలో వుండడానికి వత్తరమే ఈ పట్టణంలో వాడుకలవారి చౌకదిపోయి తెలివి నిర్జీవకరులకు ఆహారధాన్యాలు సక్రమంగా అందేటట్టు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి, పిబ్బందికి వున్నది.

ఇక్కడ ఇప్పటివరకు వర్షాలు లేవు దుక్కుటుకాలేదు. విత్తనాలు పడలేదు. కడవు మాదనవల్ల ద్యోకకమవుతున్నాయి.

కె. హరికృష్ణచౌదరి,
స్వతంత్ర పార్టీ అగ్రనైజర్,
రాయచోటి.

• • •

విజయనగరంలో బియ్యం కొరత

ప్రభుత్వం వారు కిలో బియ్యం 80 పైసలకు అమ్మమన్నారు. ఇలా అమ్మడం లేదని ఇద్దరు మనుగుడు వర్తకులను పట్టుకున్నారు దానితో మార్కెట్లో బియ్యం అమ్మే తుకాణదారులు తమ అంగడులే మూసివేశారు. బియ్యం ఇక్కడకు రావడం లేదు ఈ విధంగా మరి రెండు రోజులు వుంటే తీవ్ర పరిణామాలు ఏర్పడవచ్చు. కనుక వెంటనే తగు చర్యలు తీసికొని బియ్యం సత్వర సరఫరా చేయించవలసినదిగా కోరుతున్నాను.

చింతపల్లి నారాయణ,
కార్యదర్శి, పట్టణ యువజన కాంగ్రెస్
విజయనగరం.

• • •

'విశ్వదీపం' కావ్యసమీక్ష: రచయిత అభిప్రాయాలు

గత నెల 11 వ తేదీ "ఆంధ్రజ్యోతి"లో ప్రచురించిన నా "విశ్వదీపం" కావ్యానికి బు. వేం. ర. గారి పరామర్శలో 128 పద్యాలు పరిమితిగల ఈ చిన్న పుస్తకం "మహాత్ముని విశ్వదీపంగా చూపిన మహాకావ్యం" అనిరచయిత పేర్కొన్నారు. అని అడిగినందుకు. మహాత్ముని 79 సంవత్సరాల జీవితకాలమును ఏడు భాగాలుగానేసి ఒక్కొక్క భాగానికి ఒక్కొక్క కిరణమని పేర్కొన్నారు. ప్రథమ కిరణం పదిరెండేళ్ల వరకు మహాత్ముని బాల్యమున వర్ణిస్తుంది. పద్య భాగానికి పైన విశ్వదీపం. ప్రథమ కిరణం అని కూడా ముద్రించబడి వున్నది. ఇంకను ఆరు కిరణాలు రచించినగాని ఈ విశ్వదీపం పూర్తంకాదని తెలుస్తూ ఉన్నదికదా! నేను మహాపరాధం చేసినట్లు వ్రాయడంలో బు. వేం. ర. గారి అభిప్రాయం ఏమిటి?

గాంధీజీ తల్లిదేవమ్మ ఆయా దందనులు అనుకూలంగా "పుట్లిబాయి, పుట్లీబాయి మొదలైన పేరుల మార్పునిచ్చింది. అనగా అసలు పేరు పుతలీబాయి కదా?" అని వ్రాశారు అవును. ఆమె పేరు చందస్సుకు అనుకూలంగా "పుట్లిబాయి" అని వ్రాశాను మరి భాషలలో "త" అనే అక్షరానికి ఇంగ్లీషులో "ట" అనే అక్షరం వాడతారు. అనగా ఆమె పేరు "పుట్లిబాయి" కాదనిన బు. వేం. ర. గారు త్రాసివేయు "పుతలీ" కాదు. అదీగాక, ఆయా వృత్తుల గమనం కొరకు మనపులపేర్లు కొంత మార్పు చెయ్యవలసివస్తుంది కనుక సహజం.

"ఇందులో వల్లభాచార్యుల కేరళదేశంలో వైష్ణవ మతాన్ని వ్యాప్తి చేసినట్లు, బ్రాహ్మణులు జైనులకాలాన్ని అవలంబించినట్లు పున్నది. ఇది విరుద్ధంగా కనబడుతుంది" అన్నారు. అనాదిగా మనదేశంలో బ్రాహ్మణ జాతివారు విద్యావంతులు లవడం చేత వారు మొదటకొన్ని కొత్త ప్రభావాలకు లోనవుతారు. వారిని ఇతర జాతులవారు అనుకరించడం మనకు అనుభవంలో ఉన్న వగత్తే. ఉదాహరణకు, ఆంగ్లేయుల ఆచారాలు మొదట బ్రాహ్మణులు అనుకరించడం. వారిని ఇతర జాతులు అనుకరించడం. అలాగునే జైనాచారాల ప్రభావం గుజరాతీ బ్రాహ్మణుల మీద పడినది అని చెప్పిన ఇతర జాతులపై వారు కుందని చదువరులు గ్రహించలేక పోయి అని శంకించామా. కాని, ఇతర జాతుల ప్రత్యేక లక్షణాలు కూడా పేర్కొనడం మాకు సాధ్యం లేదు.

"ప్రాజ్ఞుడు వంక హాస్యముగ వ్యాఖ్యానమే తనకు మున్నగు ప్రయోగములు కావచ్చు నన్నారు. కోడ అనే తృతీయా విభక్తి ప్రత్యయంలో అరంతింతు వేల చేరింది(బాలాచోట్ల) తెలియడం లేదు" అన్నారు. నేను నిఘంటువులలో వున్న శబ్దాలు వాడినా, వాటిని అవ ప్రయోగాలు అని బు. వేం. ర. గారు త్రోసివేయరు.

ఇందులోని "పద్యాలు పడక సాధిగాలేకు" అన్నారు వారు. ఒక్క పద్యం కూడా ఉదాహరించ కుండా ఆలా వ్రాయడంలో వారి ఉద్దేశ్యమేమో తెలియదు.

"ఈ రచన ఎంతో శ్రమతో సాగినా హృదయంగమంగా లేనందున మహాకావ్యం అనుటకు కేవలం సాధారణ అంద కావ్యమని చెప్పడానికి కూడా అవకాశం కావాలని" అన్నారు శ్రీ బు. వేం. ర. గారు. చాల మంది పెద్దలు దీనిని చదివి, వ్రాయమన్నారు. నా కావ్యాన్ని చదవని వేనకువేల పాఠకులు బు.వేం.ర గారి అభిప్రాయంపై ఎంతవరకు ఆధారపడ 'చ్చు'కో అలోచించుకుందురుగాక.

ఆవంత్స రంగారావు.

అలహాబాద్, లక్నోలలో హర్తాల్

పెక్కుమంది అరెస్టు

అలహాబాద్, ఆగస్టు 2— హర్తాల్ పందృంగా విన్న ఇక్కడ తమపై రాళ్లు రువ్వుతున్న మూకలను చెదరగొట్టడానికి పోలీసులు రాష్ట్రవాయువు ప్రయోగించారు. రెండుపార్టీల లాఠీఛార్జీ చేశారు. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్, కొందరు పోలీసులు గాయపడ్డారు. విన్న సాయంత్రం వరకు సుమారు 30 మందిని అరెస్టుచేశారు.

సినిమా హాళ్లను మూసివేయవలసిందని మేనేజ్‌మెంట్‌లను కోరడానికి సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుల ఆధ్వర్యాన సుమారు వేయిమంది సినిమా హాళ్లలో ప్రవేశించడానికి ప్రయత్నించారు. పోలీసులు వీరిని గేట్లవద్ద అడ్డుకోగా, కొంతమంది రాళ్ళు రువ్వారు. ఇరుపుమీద పోలీసులు లాఠీఛార్జీ చేశారు. కన్నీటి వాయువు ప్రయోగించారు.

కవి ఒప్పందానికి విరుద్ధమనుచుకంగా విన్న హర్తాల్ జరుపవలసిందని ఎస్.ఎస్.పి. విజ్ఞప్తి చేసింది.

రెండుగంటల తర్వాత మళ్ళీ గుంపు చేరగా పోలీసులు మరొకసారి లాఠీఛార్జీ చేశారు.

అనేక షాపులను, హోటళ్ళను మూసివేశారు. సైకిల్ రిక్షాలు కూడా ఆగిపోయాయి.

కాదులలో వెదుకుతున్నవారిని నడిపి వెళ్ళవలసిందని ఎస్. ఎస్. పి. కార్యకర్తలు కోరారు.

మామూలు కార్యకలాపాలు జరగకుండా అడ్డుపడుతున్నందువల్ల లక్నోలో తొమ్మిదిమంది ఎస్. ఎస్. పి. కార్యకర్తలను అరెస్టు చేశారు.

పార్టీవారు ఉద్యోగులు ఇచ్చిన బ్రాపికోను అడ్డుపెట్టడానికి ప్రయత్నించగా ఈ అరెస్టులు జరిగాయి.

అరెస్టయిన వారిలో ఉత్తర ప్రదేశ్ సంయుక్త సోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ రామానంకర్‌గుప్త, అఖిలభారత సమాజవాది, మహిళావిభాగ కార్యదర్శి కుమారి హనీబాలామ తహసీన్, ఎస్. ఎస్. పి. లక్నో నగరశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి బ్రిజ్ రాణీఖన్నా వున్నారు.

శ్రీ చావలి నాగేశ్వరరావుకు సతీ వియోగం

విజయవాడ, ఆగస్టు 2— శ్రీ చావలి నాగేశ్వరరావు సహధర్మిణి శ్రీమతి శివకామసుందరమ్మ (62) గత నెల 26 వ తేదీ సదయం టాటాయిలో కాలధర్మం చెందారు. శ్రీమతి శివకామ మంతరమ్మ సుమారు 25 సంవత్సరాలుగా తమ ఇంటికి వచ్చే ముప్పై ప్రముఖ దేశనాయకులకు ఆతిథ్య మిస్తూ ఆదర్శగృహిణిగా జీవించారు. ఈమెకు నలుగురు కుమార్తెలు, ఒక్క కుమారుడు వున్నారు.

పశ్చాత్తప్తుడు కాని నాజీ ఖయిదీ

బెర్లిన్, ఆగస్టు 2— ఆరు వందల గదుల గల స్పాండౌ కారాగారంలో వచ్చే యేడాదినుంచి ఒకే ఒక ఖయిదీ నివసించబోతున్నాడు. అతని పేరు రుడాల్ఫ్‌హెస్: హిట్లర్ అనుచరుడు; వయస్సు 71 సంవత్సరాలు; నిచ్చివాడు కాదని డాక్టర్లు చెబుతున్నా, అనేది తల తిక్కచేష్టలు ఉన్నాయన్నిటిని పోలి వుంటున్నాయి.

ఇప్పుడు స్పాండౌ కారాగారంలో అతనితోపాటు బ్యాడర్ మీనాక్, ఆర్నర్‌స్పీర్ అనే మరి ఇద్దరు నాజీ ఖయిదీలున్నారు. వారు ఇరవైయేళ్ళ శిక్ష అనంతరం విడుదల కానున్నారు. హెస్‌కు యావజ్జీవ శిక్ష పడింది అతన్ని మరొక చిన్న ఖయిదుకు మార్చాలని, లేదా వదలివెయ్యాలని పాశ్చాత్య రాజ్యాలు కోరుతున్నా, రష్యా అంగీకరించడంలేదు.

1941లో శాంతి ప్రయత్నాలు చేయడానికి బ్రిటన్‌లో పారాచూట్‌తో దిగినప్పటినుంచి హెస్ ఖయిదీగానే వుంటున్నాడు. హిట్లర్ అతన్ని నిచ్చివాడుగా ప్రకటించిన హెస్ ఇప్పటికీ హిట్లర్‌ను మహాపురుషుడు, ఈ శతాబ్దానికి తిరుగులేనివిగా భావిస్తున్నాడు.

నాడు మేకలకాపరి: నేడు ఉగాండా ప్రధాని

మిల్టన్ ఒబోటె

ఇండియాలో పది రోజులపాటు పర్యటించడానికి వచ్చిన ఉగాండా ప్రధాని డాక్టర్ మిల్టన్ ఒబోటె బ్యాంకీలోకాన్ని ఖాళీచేసుకుంటే, ఒకనాటికి ఆయన ఉగాండా ప్రధాని కాగలరని ఎవ్వరూ అనుకొని వుండరు.

చిన్నప్పుడు ఆయన తన తల్లిదండ్రులతో పాఠశాలకు వంపలేదు. మందకాపరిగావుంటూ, పదేళ్ళు వచ్చినా మాటలాడడం కూడా సరిగా రాని ఒబోటె అక్షరం, ఇంగ్లీషు నేర్చుకున్నాడు. ఆ తర్వాత కొద్ది కాలంలోనే ఇంగ్లీషులో ఆరు ప్రకరణాలు వ్రాయగలిగాడు. 1948లో మరల స్కాలర్షిప్ అక్షరం వచ్చింది. అలాగే ఎడ్వాయిస్ ప్రైజ్ ఇన్సూరెన్సు అక్షరం స్థాపయింది. అగ్నేయ ఆసియాలో ఇలా స్త్రీలకు సాంఘిక భద్రత చేకూర్చిన గౌరవం ఒక్క ఇదిమాత్రే దక్కుతుంది. మిగతా భావనాన్నీ ఒక ఎత్తు; లేబర్‌కు సంబంధించిన భావనాలన్నీ ఒక ఎత్తు!!

మన దేశంలో ప్రసూతి ప్రయోజన చట్టం (1955) ప్రకారం ఎంప్లాయిమెంట్ కార్మికులకు బాలసమయానుగుణంగా లభించినది. 18 సంవత్సరాల పైబడ్డ ప్రతి యువతికీ ఆరు నెలల కంటికతర లేకుండా ఓటుహక్కు లభించింది. ఇది ఎంతయినా ప్రశంసించ తగ్గ విషయం: బ్రిటన్‌వంటి అత్యుదయకరమైన దేశాలలోకూడా ఎన్నో ఉద్యమాలు గడచిన తర్వాతనే. అదేరోజు స్త్రీలకు ఓటింగు హక్కు లభించలేదు.

కాపురం భావనాలనేవి లేకపోతే స్త్రీలకు ఈనాడు మన దేశంలోవున్న ప్రతిపత్తి లభించేదికాదేది నిర్వివాదాంశం. కాని మరొక దృష్టకరమైన విషయం ఒకటుంది. నేటికీ మా దేశపుస్త్రీలలో మాటికి 10 మంది మాత్రమే విద్యావంతులు. భావనాలు చామకః వున్నాయి కాని యివన్నీ తమశోషమేనని అందరు గ్రహించ గలిగినదే విజయం ఆద్యుదయం సాధ్యమవుతుంది.

— కె. వరలక్ష్మి.

అమెరికాలో న్యాయశాస్త్ర అధ్యయనానికి, లండన్‌లో అర్థిక శాస్త్ర పరిశీలనకి అయనకు అవకాశాలు వచ్చినా, కొన్ని ఇబ్బందులవల్ల ఆ రెండు అవకాశాలను వినియోగించుకొనలేక పోయేసరికి అయనకు తీవ్రమైన ఆశాభంగం కలిగింది.

ప్రదేశమైన ఉగాండాను వదలి, కొంతకాలం అయన కీన్యాలో కాలం గడిపాడు. అక్కడ ఒక చక్కెర ఫ్యాక్టరీలో ఆయన కూలిగా పని చేశాడు. అయన విద్యను, ప్రతిభను గుర్తించిన ఆ సంస్థ కొంతకాలం తర్వాత ఆయనను గుమస్తా గిరికి నియమించింది.

కీన్యాలో పని చేస్తున్నప్పుడు హార్వర్డ్ మాజీ దౌర్జన్య వాదులు అయనపై దాడి చేసి, రైతు న్యాయగన్నకు అయన ఎగుమతి చేస్తున్న నిమిత్తమ తాను తొలగక పోవాలని ప్రయత్నించారు.

కాని, ఒబోటె తన వాక్చాతుర్యంతో వారిని దౌర్జన్య కాండనుంచి మరలించి, తన యజమానుల ప్రశంసను పొందాడు.

కీన్యాలో వుండగానే ఒబోటెకు రాజకీయాలపట్ల ఆసక్తి కలిగింది. ఆ తర్వాత ఉగాండా తిరిగివెళ్ళినప్పుడు ఆయన అక్కడి రాజకీయాలలో ప్రముఖపాత్ర వహించి, అచిరకాలంలోనే— అంటే 1967 డిసెంబర్‌లో ఉగాండా లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో సభ్యుడైనాడు."

ఉగాండాకు తిరిగివచ్చిన తరువాత అయన అక్కడి నేషనల్ కాంగ్రెసులో సభ్యుడై, దాని నాయకులలో ఒకడైనా, ఆ తర్వాత ఆ పార్టీ నుంచి దీలిపోయి ఉగాండా పీపుల్స్ కాంగ్రెసు అనే కొత్త పార్టీని 1960మార్చిలో ఏర్పాటుచేశాడు. దానికి అప్పటినుం

ఫిల్మ్స్ డివిజన్

ఈ క్రింది వారు కావలెను

(1) ఒక మేకప్‌మాన్ : ఉద్యోగము శాశ్వతమైనది. కొనసాగించబడ వచ్చును. జీతం: రు. 210.10.290.15.320. అర్హతలు అతిముఖ్యమైనవి: ఒక ఫిల్మ్ స్టూడియోలో మేకప్‌మాన్‌గా కనీసం అయిదు సంవత్సరాల అనుభవం. మరియు ఒకగుర్తింపబడిన యూనివర్సిటీ నుంచి స్కూలింగ్ పరీక్షలు.

(2) ఎడిటర్ ఎలక్ట్రిషియన్ : ఉద్యోగము శాశ్వతమైనది. కొనసాగించబడ వచ్చును. 1 కంటే పెద్దుల్లు కలవారు అభ్యర్థులకు రిజర్వుచేయబడినది. జీతం: రు. 125.3.181.4.155 అర్హతలు: అతిముఖ్యమైనవి: ఒక అర్హతగల అధికారి నుంచి గ్రేడ్ I సైర్టిఫికెట్ సమర్పించు కలిగియుండవలెను. మరియు ఒక పారిశ్రామిక సంస్థలో గాని లేక సినీదైన ఫిల్మ్ స్టూడియోలో గాని ఎలక్ట్రిషియన్‌గా కనీసం రెండు సంవత్సరాల అనుభవం. వాంఛనీయమైనవి : ఒక గుర్తింపబడిన యూనివర్సిటీ నుంచి మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత.

(3) ఒక అర్హిస్టు గ్రేడ్ II : ఉద్యోగము శాశ్వతమైనది. కొనసాగించబడ వచ్చును. పెద్దుల్లు కలవారు అభ్యర్థులకు రిజర్వుచేయబడినది. జీతం: రు. 150.5.160.8.216. అర్హతలు : అతిముఖ్యమైనవి: కమర్షియల్ అర్ట్, యానిమేషన్ డ్రాయింగ్స్, రాత్రి పత్రికలలో కార్టూనులు, డిజైనులు మరియు వివరణల మన్నుగు కళా రంగంలో కనీసం రెండు సంవత్సరాల అనుభవం. మరియు గుర్తింపబడిన అర్హస్కూలు నుంచి డిప్లొమా కలిగియుండవలెను. వాంఛనీయమైనవి : గుర్తింపబడిన యూనివర్సిటీ నుంచి మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత.

(4) ముగ్గురు బాయిస్ : రెండు శాశ్వతమైనవి. పెద్దుల్లు తెగల అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి. మిగిలిన ఒకటి శాశ్వతమైనది. కొనసాగించబడవచ్చును. పెద్దుల్లు కలవారు అభ్యర్థులకు రిజర్వుచేయబడినది. జీతం: రు. 125.3.181.4.155, అర్హతలు: అతిముఖ్యమైనవి: గుర్తింపబడిన యూనివర్సిటీ నుంచి మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత. మరియు ఒక ఫిల్మ్ స్టూడియోలో ఫిల్మ్ బాయిస్‌గా కనీసం రెండు సంవత్సరాల అనుభవం.

(5) అర్దలు అసిస్టెంట్ ఎడిటర్లు : ఒక శాశ్వతమైనది. పెద్దుల్లు తెగలవారికి రిజర్వుచేయబడినది. మిగిలిన ఒకటి శాశ్వతమైనది. కొనసాగించబడవచ్చును. జీతం: రు. 150.5.160.8.216. అర్హతలు: అతిముఖ్యమైనవి: గుర్తింపబడిన యూనివర్సిటీ నుంచి మెట్రిక్యులేషన్‌గాని దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత మరియు సినిమా ఫిల్మ్‌లను ఎడిటింగ్‌లో కనీసం మూడు సంవత్సరాల అనుభవం.

(6) ఒక ప్రొజెక్షన్ రూమ్ ఆపరేటర్ : ఉద్యోగము శాశ్వతమైనది. కొనసాగించబడ వచ్చును. జీతం: రు. 200.10.290.15.320. అర్హతలు: అతిముఖ్యమైనవి : గుర్తింపబడిన యూనివర్సిటీ నుంచి మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత ఒక అర్హతగల అధికారి నుంచి సినిమా ప్రొజెక్షనిస్ట్ సైర్టిఫికెట్ గాని లేక సర్టిఫికెట్ గాని లేక డిప్లొమా గాని కలిగియుండవలెను. మరియు ప్రభుత్వ నిర్వహణలో నున్న దానిలో గాని, కమర్షియల్ సినిమా హాలులందు గాని ప్రొజెక్షన్ రూమ్ ఆపరేటర్‌గా కనీసం మూడు సంవత్సరాల అనుభవం.

(7) ఒక ఫిల్మ్ పరీక్షకుడు : ఉద్యోగము శాశ్వతమైనది. పెద్దుల్లు కలవారికి రిజర్వు చేయబడినది. జీతం: రు. 95.3.110. అర్హతలు : అతిముఖ్యమైనవి : మిడిల్ స్కూల్ స్టాండర్డులో ఉత్తీర్ణత. ఇంగ్లీషు, హిందీ భాషలందు మంచి నడజ్ఞానము. సిల్మ్ చెకింగ్ పద్ధతులో అనుభవం.

(8) ఇద్దరు స్టూడియో బాయిలు : ఒకటి శాశ్వతమైనది. పెద్దుల్లు తెగలవారికి రిజర్వు చేయబడినది. మిగిలిన ఒకటి శాశ్వతమైనది. కొనసాగించబడవచ్చును. పెద్దుల్లు కలవారు అభ్యర్థులకు రిజర్వుచేయబడినది. జీతం: రు. 125.3.131.4.155, అర్హతలు: అతిముఖ్యమైనవి: గుర్తింపబడిన యూనివర్సిటీ నుంచి మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత. మరియు ఒక ఫిల్మ్ స్టూడియోలో ఫిల్మ్ బాయిస్‌గా కనీసం మూడు సంవత్సరాల అనుభవం.

(9) ఇద్దరు అసిస్టెంట్ కెమెరామెన్ : ఒకటి శాశ్వతమైనది. పెద్దుల్లు తెగలవారికి రిజర్వుచేయబడినది. మిగిలిన ఒకటి శాశ్వతమైనది. కొనసాగించబడవచ్చును. జీతం: రు. 150.5.160.8.216. అర్హతలు. అతిముఖ్యమైనవి. గుర్తింపబడిన యూనివర్సిటీ నుంచి మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత మరియు సినిమా ఫిల్మ్‌లను ఎడిటింగ్‌లో కనీసం మూడు సంవత్సరాల అనుభవం.

(10) ఒక లేబొరేటరీ అసిస్టెంట్ : ఉద్యోగము శాశ్వతమైనది. పెద్దుల్లు కలవారికి రిజర్వుచేయబడినది. జీతం: రు. 125.3.131.4.155. అర్హతలు: అతిముఖ్యమైనవి: గుర్తింపబడిన యూనివర్సిటీ నుంచి మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత. మరియు ఒక ఫిల్మ్ స్టూడియోలో ఫిల్మ్ లేబొరేటరీలో గాని లేక సినీదైన ఫిల్మ్ స్టూడియోలోగాని ఎలక్ట్రిషియన్‌గా కనీసం రెండు సంవత్సరాల అనుభవం. వాంఛనీయమైనవి : ఒక గుర్తింపబడిన యూనివర్సిటీ నుంచి మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత.

(11) ఇద్దరు అసిస్టెంట్ కెమెరామెన్ : ఒకటి శాశ్వతమైనది. పెద్దుల్లు తెగలవారికి రిజర్వుచేయబడినది. మిగిలిన ఒకటి శాశ్వతమైనది. కొనసాగించబడవచ్చును. జీతం: రు. 150.5.160.8.216. అర్హతలు : అతిముఖ్యమైనవి: కమర్షియల్ అర్ట్, యానిమేషన్ డ్రాయింగ్స్, రాత్రి పత్రికలలో కార్టూనులు, డిజైనులు మరియు వివరణల మన్నుగు కళా రంగంలో కనీసం రెండు సంవత్సరాల అనుభవం. మరియు గుర్తింపబడిన అర్హస్కూలు నుంచి డిప్లొమా కలిగియుండవలెను. వాంఛనీయమైనవి : గుర్తింపబడిన యూనివర్సిటీ నుంచి మెట్రిక్యులేషన్‌గాని దానికి సమానమైన దానిలోగాని ఉత్తీర్ణత.

(12) ఒక ఫిల్మ్ పరీక్షకుడు : ఉద్యోగము శాశ్వతమైనది. పెద్దుల్లు కలవారికి రిజర్వు చేయబడినది. జీతం: రు. 95.3.110. అర్హతలు : అతిముఖ్యమైనవి : మిడిల్ స్కూల్ స్టాండర్డులో ఉత్తీర్ణత. ఇంగ్లీషు, హిందీ భాషలందు మంచి నడజ్ఞానము. సిల్మ్ చెకింగ్ పద్ధతులో అనుభవం.

(13) ఇద్దరు స్టూడియో బాయిలు : ఒకటి శాశ్వతమైనది. పెద్దుల్లు తెగలవారికి రిజర్వు చేయబడినది. మిగిలిన ఒకటి శాశ్వతమైనది. కొనసాగించబడవచ్చును. జీతం: రు. 70.1.80. ఇబి.1.85. అర్హతలు. అతిముఖ్యమైనవి : హిందీ, ఇంగ్లీషు భాషలను చదువును. వ్రాయను కలిగియుండవలెను. మరియు ఒక ఫిల్మ్ స్టూడియోలో ఒక సంవత్సరం అనుభవం వాంఛనీయమైనవి. మిడిల్‌స్కూల్ స్టాండర్డులో ఉత్తీర్ణత.

(14) ఒక జూనియర్ పెయింటర్ : ఉద్యోగము శాశ్వతమైనది పెద్దుల్లు కలవారికి రిజర్వు చేయబడినది. జీతం: రు. 75.1.85 ఇబి. 2.95 అర్హతలు: అతి ముఖ్యమైనవి : హిందీ, ఇంగ్లీషు భాషలను చదువును వ్రాయను కలిగియుండవలెను. వీడైనా ఫిల్మ్ స్టూడియో సెట్టింగ్స్‌లోలో గాని రంగుల కళాపెనీలోగాని, ఇంటీరియం డెకొరేటర్స్‌లో గాని పెయింటర్‌గా కనీసం మూడు సంవత్సరాల అనుభవం.

వయోపరిమితి : 1 మరియు 3 ఉద్యోగములకు 40 సంవత్సరములలోపుగా వుండాలెను మిగతావారికి 1.11.1965 తేదీనాటికి 26 సంవత్సరాలు నైనా వుండకూడదు

పెద్దుల్లు కలవారు / తెగల అభ్యర్థులకు వయోపరిమితి అయిదు సంవత్సరాలవరకు సడలించబడుతుంది. కొనగింపబడిన ప్రభుత్వోద్యోగులు, మాజీ సైనికులు, విరిద్యోగులైన స్వాతంత్ర్యకాముకులు. 1.1.1964 తేదీన గాని, దానికి తర్వాతగాని పాకిస్థాన్ నుంచి వెళ్ళగొట్టబడి భారతదేశానికి వలస వచ్చినవారికి తూర్పు ఆఫ్రికా దేశాలనుంచి, మరియు బర్మా నుంచి తిరిగివచ్చిన భారత పౌరుల విషయంలో కూడా యీ నిబంధన అమలు చేయబడును. అభ్యర్థులు పూర్తి వివరములు తెలుపుకొనుట.

విడాకులా, కుతంత్రమా?

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2—విడాకులు తీసుకుంటున్నారని చెప్పి శాశ్వత కార్డు కలిగిన హౌసింగ్ బోర్డు నుంచి విడివిడిగా ఇళ్ళను కంపాదించిన ఉదంతం నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తర సమయంలో వెల్లడైంది.

న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, శాశ్వత కార్డు కలిగిన వారికి ఇంటిని కేటాయించడం ఎలా జరిగిందన్న విషయాన్ని హౌసింగ్ బోర్డు విచారణ జరిపిస్తున్నారు.

ఇండియన్ డైవర్స్ వివాహాల చట్టం కింద విడాకులు తీసుకోవడానికి తాము అంగీకరించినట్లు, అందుచేత తమ నోట కుటుంబంగానీ కాక వేర్వేరు వ్యక్తులుగానే పరిగణించబడవలసివున్నట్లు వాదించారట.

అది కేవలం విడాకులేనా లేక కుతంత్రమా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా సభలోనందరు గొల్లున నవ్వారు.

మిడ్నాపూరు కాంగ్రెసువాదుల

నిరాహారదీక్ష విరమణ

కలకత్తా, ఆగస్టు 2—మిడ్నాపూరు జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ పి. చక్రవర్తి, ప్రసిద్ధ కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. కె. ధర్ మొన్నరాత్రి తమ నిరాహారదీక్షను విరమించినట్లు ఇక్కడ కాంగ్రెసు వర్గాలు తెలియజేశాయి.

జిల్లా కాంగ్రెసు కమిటీ ప్రాథమిక సభ్యులను చేర్చించే విషయంలో జరగుతున్న అన్యాయాలను తొలగించాలని కోరుతూ వారి నిరశనవ్రతం ప్రారంభించారు.

ముఖ్యమంత్రి శ్రీ సేన్, సభ్యులు బెంగాల్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్ రాయించిన హామీల దృష్ట్యా వారు తమ నిరాహార దీక్షను విరమించారు.

గ్రామోద్యోగుల వారసత్వం హక్కులు పునరుద్ధరించాలి

అసెంబ్లీలో పలువురి ఉద్ఘాటన

విశాఖపట్నం, శ్రీకాకుళంజిల్లాల అభివృద్ధికి బోర్డు ఏర్పాటుకు శ్రీ లక్ష్మణదాస్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 2—

గ్రామోద్యోగుల వారసత్వపుహక్కులను పునరుద్ధరించడానికి రాజ్యాంగాన్ని సవరించాలని అసెంబ్లీలో నేడు పెక్కుమంది సభ్యులు కోరారు.

రాయలసీమ బోర్డు, తెలంగాణా ప్రాంతీయ సంఘాలను ఏర్పాటు చేసినట్టుగానే శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయాలని శ్రీ లక్ష్మణదాస్ సూచించారు.

గవర్నర్ ప్రసంగానికి అభివందనము తెలిపే తీర్మానంపై మూడవరోజు చర్చలో ప్రసంగిస్తూ గ్రామోద్యోగుల యంత్రాంగం అనే సొసైటికి పునాదివంటివారని, అపునాదులను బలహీన పరచరాదని కోరారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఉకలాపు లక్ష్మణదాసు గ్రామోద్యోగుల కోర్కెలను గట్టిగా సమర్థిస్తూ వారు గ్రామ స్థాయిలో కేవలం ఉద్యోగులు మాత్రమేకారని గ్రామాలకి వచ్చే వతిఉద్యోగికి అన్నివిధాలా సహాయపడే ఉద్యోగులని అన్నారు.

వారి సమస్యలను పరిశీలించే విషయాలు సంఘాలు ముందు గ్రామోద్యోగుల పదవులు గౌరవ పదవులని వారిపదవులను సుస్థిరంగా వుండేటట్టుచూడాలన్న విషయాన్ని గుర్తించాలని అయన ఉద్ఘాటించారు.

మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ నాగిరెడ్డి మాట్లాడుతూ "చట్టాలు చేస్తున్నది మనుష్యులే గా మనుష్యులబాగుకోసం మనుష్యులుచేసిన చట్టాలను మనుషులు మార్చవచ్చు లెండి' అని అన్నారు

ఈనాడు చర్చలో పాల్గొన్న సభ్యులు ఇరిగేషన్ బావులువంటి స్థానిక సమస్యలు, వ్యవసాయ పంపుసెట్లకు కిరోసిన్ కొరత, గ్రామీణ విద్యుదీకరణలో మందకొడితనం, ఆహార పరిస్థితి, ఎడులు సమస్య, ఎస్. టి. వేతనాలను గురించికూడా ప్రస్తావించారు.

రాష్ట్రంలో ఆహార పరిస్థితి "పూరంగా" వున్నదని పోచారం సభ్యుడు శ్రీ టి. కె. అర్కన్న చెబుతూ "తెలుగు రాజ్య మేర్పడికీ కాలి వడికు రెడ్డి కాగడాకి కుళ్ళు పీళ్ళు తిరుగాడికి గడ్డి" అని తెలుగు కవి శ్రీ శ్రీ 1946లో వ్రాసిన ప్రాచక్రీడను పలకరించారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు ప్రత్యేక బోర్డు

రాయలసీమబోర్డు, తెలంగాణా ప్రాంతీయ సంఘాలను ఏర్పాటు చేసినట్టుగానే శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు ప్రత్యేక అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని శ్రీ లక్ష్మణదాస్ సూచించారు,

శ్రీ లక్ష్మణదాస్ తన ప్రసంగంలో ఇంకా అన్నారు:

"ఈ జిల్లాలలో ప్రతి ఏడాది 90 దుర్భిక్షవర్షం కురుస్తుంది. ఈ జిల్లాలలో 30 నుంచి 40 నదులు పరుగు ప్రవహిస్తున్నవి. ఈ నదీజలాలను, వర్షపాతాన్ని సక్రమంగా వినియోగించుకొనడానికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలను రూపొందించిన పక్షంలో ఈజిల్లాలను రాష్ట్రానికి ధాన్యాగారంగా మార్చడానికి తగినశక్తి, యుక్తులు అన్నిరైతులకు కలవు ఈ జిల్లాల అభివృద్ధికి ఇన్ని వనరులున్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తున్నదో నాకు బోధపడడం లేదు.

"రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాల స్కేళ్ళను పరిశీలించడానికి ప్రభుత్వం శాశ్వత సంఘాన్ని ఏర్పాటు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాల మధ్య ఎంతో తేడా వుండడంలో న్యాయంలేదు కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతనాల స్థాయికి రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలను పెంచడానికి కాగల అధిక వ్యయాన్ని భరించ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరాలి."

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు అందోళన చెందరాదని శ్రీ లక్ష్మణదాసు సలహానిచ్చారు "కార్మికుల వలె బజార్లో పడి నినాదాలు చేయడం మంచిది కాదు" అని అయన అన్నారు.

సికిందరాబాద్‌లో పొదుపు ఉద్యమం

ప్రచార సంఘం ఏర్పాటు

హైదరాబాద్ ఆగస్టు 2—సికిందరాబాద్ నగర జాతీయ పొదుపు ఉద్యమసలహాసంఘం నిన్న శ్రీ కె. ఆర్. విష్ణు అధ్యక్షతన సమావేశమై, పొదుపు పుస్తకాన్ని ప్రజలలో మరింతగా ప్రోత్సాహపరచడానికి ఒక పొదుపు ఉద్యమ ప్రచార సంఘాన్ని ఏర్పాటుచేశారు.

నగరంలోని నిరుద్యోగ పరిశ్రమలలో ప్రముఖులు. ప్రముఖ వ్యాపారస్తులను కలుసుకొని, వారి దగ్గరనుంచి జాతీయపొదుపు ఉద్యమానికి తగు ప్రోత్సాహం కల్పించడానికి సంఘం పత్యేక చందాలు సంకల్పించారు.

జాతీయ పొదుపు ఉద్యమానికి ఈ నెలలో 10 లక్షల రూపాయలను సేకరించాలని సభ్యులు కార్యక్రమంలో నిర్ణయించారు.

శ్రీ శ్యామ్ అయ్యంగార్, శ్రీమతి పద్మావతి ఎ. ఇగ్నాటియస్, శ్రీ పతి పద్మనాభన్ మున్నగు సలహాసంఘం సభ్యులు జాతీయ పొదుపు ఉద్యమం జిల్లా అధ్యక్షులు శ్రీ ఎస్. రమణరావులు సమావేశంలో పాల్గొన్నారు.

ఒంగోలు డివిజన్ విద్యుత్ పథకం

రు 15 లక్షలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, ఆగస్టు 1—ఒంగోలు ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ కె. వెంకటేశ్వరరావు ఈ సంవత్సరం ఒంగోలు డివిజన్‌లో 40 గ్రామాలకు విద్యుచ్ఛక్తిని అందించడానికి 15 లక్షలరూపాయలు అర్హు చేస్తారని చెప్పారు. మూడవ ప్రణాళికలో మాస్టర్ ప్లాను క్రింద ఉన్న పనులుకూడా పూర్తిచేయవలసియున్నదని చెప్పారు. రేపల్లె సమితిలో పనిచేసినట్లు గ్రామ విద్యుత్ పథకం 65 డిసెంబరు నాటికి పూర్తికాగలదని చెప్పారు.

విజయవాడ సేల్స్‌క్లబ్‌లో

జనాభా పెరుగుదలపై ప్రసంగం

విజయవాడ, ఆగస్టు 2— స్థానిక సేల్స్ క్లబ్ సమావేశంలో "జనాభా పెరుగుదల-వాడకంద్వారా ప్రతికూలత" అనే విషయంపై శ్రీ అన్నాప్రగడ లక్ష్మీనారాయణ మొన్న ఉపన్యసించారు. స్థానిక మెడికల్ అసోసియేషన్ హాలులో జరిగిన ఈ సమావేశానికి శ్రీయుత ఎస్. చంద్రవర్కర్ అధ్యక్షత వహించారు. గౌరవ కార్యదర్శి శ్రీ వి. వి. మూర్తి నారాయణమూర్తి వక్తను పరిచయంచేశారు.

కుష్ఠువుల డాక్టరుగారి రాక!

వైద్యశ్రీగ్రంధేరఘురామ గుప్తగారి పర్యటన

బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంథులు, పక్షవాయువు, బోదకాలు, నపుంసకత్వము, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి.బి, దయాబెటిస్ (దక్కెరవ్యాధి), సుఖవ్యాధులు, వరిణామకులలు (కడుపు నొప్పులు), సన్నపాటివారు లావగుటకు, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు ఇవ్వబడును. కేటలాగు కోరికపై ఉచితముగ పంపబడును,

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుము రు. 5/- లు.

పాత రోగులకు సలహా ఉచితము.

గమనిక : ఔషధములు తీసుకొనగోరువారు డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి, తీసుకొనవచ్చును. ఔషధమునకు అర్హరిచువారు, డాక్టరుగారికి కనీసము రు. 20 లు అడ్వాన్సుగా చెల్లించిన మిగతా పైకమునకు ఔషధములు కంపెనీ నుండి వి. పి. గ వంపబడును. ఇచ్చిన మందులు పరిస్థితులలోను వాపసు తీసుకోబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపసు ఇవ్వబడవు.

హైదరాబాద్ : 3 మంగళ వగలు 2 గం, నుండి 4 బుధ వగలు 12 గం. వరకు శంకర్‌షేర్ హోటల్, అప్‌జల్‌గంజ్, ఫోను నెం. 41817.

కర్నూలు : 5 గురువారం రవి బ్రకాశ్ లాడ్జింగ్, ఫోన్ 800.

గుంతకల్ : 6 శుక్ర 11 నుంచి సా॥ 3 గం. బృందావన్ లాడ్జి, రింగ్‌రోడ్డుగర,

అనంతపురం : 7 శనివారం శాంతినివాస్ రిఫ్రెషింగ్ రూమ్సు,

హిందూపురం : 8 ఆది మ॥ 12 నుంచి 4 గం, మ॥ నంజుండేశ్వర బిల్డింగ్స్,

బెంగుళూరు-9 : 9 సోమవారం వగలు 2 గం నుంచి సా॥ 6 తాజ్‌మహల్ హోటల్, ఫోన్ 73091.

బళ్లారి : 11 బుధవారం వగలు 1 గం, నుంచి సా॥ 6 వరకు గార్డెన్‌హోటల్, అదోని బస్ స్టాండ్ వద్ద, ఫోను నెం. 286.

ఫోన్ నెం. 22

గ్రామ్స్: "LEPSIN" (లెప్సిన్)

మార్కాపురం (P. O.)

కర్నూలు జిల్లా, (ఏ. పి.)

ఇట్లు,

మేనేజర్,

అమరజ్యోతి ప్రౌషధాలు,

ఏ. పి. నెం. 26.

SUVARNA

విద్యార్థుల ఆరోగ్య పథకానికి హెచ్చునిధులు

ప్రణాళికా సంఘానికి శ్రీ దేశ్‌ముఖ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

చతుర్థ ప్రణాళికలో విద్యార్థుల ఆరోగ్య పథకానికి అత్యధిక ప్రాధాన్యమివ్వాలని, దీనికి అమలుజరపడానికి తగినన్ని నిధులనుకేటాయించాలని ఢిల్లీ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీ పి. డి. దేశ్‌ముఖ్ ప్రణాళికా సంఘానికి విజ్ఞప్తిచేశారు.

జాతీయ విద్యార్థుల ఆరోగ్య మండలి ఏర్పాటు చేయడానికి, ఈ పథకం ఆధారంగా జాతీయ సమావేశానికి నే దిక్కడ ఆయన ప్రారంభోత్సవంచేశారు విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఇతర దేశాలకన్నా ఇండియా చాలా వెనుకబడి ఉన్నదన్నారు. ఆరోగ్యం సమస్యలు ఉన్నశేడా ఆర్థికరంగంలో ఉన్న కంటకన్నా తక్కువే కావచ్చునని విద్యార్థుల ఆరోగ్యం ముఖ్యమైనది కాబట్టి దానికి తగు ప్రాధాన్యత నివ్వాలి.

జనాభా పెరుగుదలను అరికట్టడానికై కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అమలు పరచడంలో వైఫల్యం, వ్యవసాయరంగంలో వైఫల్యాలవల్ల దేశంలో ఆరోగ్య సమస్యలు తీవ్ర పరిణామాలు ఏర్పడతాయి.

కార్యక్రమం విజయం కలుగవైనేకాక వివిధ సంస్థలు దానిని అమలుజరిపే విధానంపై కూడా ఆధారపడి వుంటుంది.

కేంద్ర ఆరోగ్య మంత్రిజీ శ్రీమతి మోలా పయ్యర్ సమావేశానికి అధ్యక్షతవహించారు, విద్యార్థుల ఆరోగ్య పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి విద్య, ఆరోగ్యశాఖల మంత్రులు, విద్యాశాఖాధికారులు శ్రీకృషి జరపాలన్నారు.

పోషకాహారం ఎక్కువగా లేని గ్రామప్రాంతాలలో ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. దీని అమలుకై గ్రామ సంపాదకులు, సాంఘికసంస్థల కృషి చేయాలన్నారు.

ఇప్పటివరకు దీని అమలు సంతృప్తికరంగా లేదన్నారు. తగినన్ని నిధులులేక పోవడం, నిపుణుల సర్వేక్షణలేకపోవడం ఇందుకు కొంతవరకు కారణాలైనప్పటికీ, రాష్ట్రాలు దీనికి తగినంత ప్రాధాన్యత నిచ్చి వున్నట్లయితే దీని అమలు ఇంకా చురుకుగా సాగివుండేది.

చతుర్థ ప్రణాళికలో కేటాయింపులు చేయడంలో దీనికి ఇవ్వవలసినంత ప్రాధాన్యత ఇవ్వలేదు, విద్యార్థులందరి రోగ్యాదిపరీక్షక శక్తిని కల్పించడం, వారిరోగాన్ని వ్యాధులను గుర్తించడానికి వైద్యపరీక్ష జరపడం, చతుర్థ ప్రణాళికా కాలంలో ఈ పథకం లక్ష్యాలన్నారు.

దేశంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజన పథకాన్ని కల్పించాలన్నారు.

విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడడంలో తమకున్న బాధ్యతలను సమాజం గుర్తించే

మురికివాడల నిర్మూలన పథకంకింద హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో నిర్మిస్తున్న కొత్త భవనాలకు కేంద్ర మంత్రిజీ శ్రీమతి ఇందిరా గాంధి శంకుస్థాపన చేస్తున్నప్పటి చిత్రం

ఉద్యోగ కల్పన లక్ష్యం

(1 వ పేజీ తరువాయి)

కొంచెం పత్యేక అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ విషయాన్ని తెలిపినట్లు తెలియజేశారు.

ఇళ్ళ కేటాయింపుల గురించి పలువురు కథనాలు తాము వింటున్నామని, వాటిని ఎం. ఎల్. ఎ. లకు వారి కార్యాలయం పంపించినవికూడా వున్నవని, అందుచేత హౌసింగ్ బోర్డువారు ఇంతవరకు చేసిన కేటాయింపుల జాబితాను వచ్చారికి మంత్రి అందజేయాలని కాంగ్రెస్ పత్యుడు శ్రీ జి. కొండయ్య కోరారు.

అందుకు మంత్రి అంగీకరించారు.

బోర్డు కేటాయించిన ఇళ్ళను ఇతరులకు అద్దెకు ఇవ్వవచ్చునా అని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రశ్నించారు బోర్డు అనుమతితో అలాచేయడానికి వీలు వున్నదని మంత్రి బదులు చెప్పారు.

ఇంకొక ప్రశ్నకు మంత్రి బదులుచెబుతూ ఖాదీ బోర్డువారు కిందటి సంవత్సరం నీవిరి నుంచి అక్టోబర్ అయిదువరకు రాష్ట్రంలో 105 పరిశ్రమలకు అప్పుగా 6.75 లక్షల రూపాయలను, గ్రాంటుగా 1.71,226 రూపాయలను మంజూరు చేసినట్లు తెలియజేశారు.

1964-65 లో విదేశాలకు ఎగుమతిచేయడానికి అయిదు సంవత్సరాల ఫ్యాక్టరీలు 60.554 లక్షల చక్కెరను ఉత్పత్తి చేయగలవని అంచనా వేసినట్లు శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

పోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల సంఘం

అధ్యక్షునిగా శ్రీ జి. రామకృష్ణయ్య ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 2— సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల రాష్ట్ర సమావేశం ఆటేల ఇక్కడ ప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ, సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల ఉత్సాహాన్ని, పని చేస్తున్న సేవను అభినందించారు.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి. రాజన్న, కార్యవర్గ సభ్యులు శ్రీ సి. వి. రామవారి, సమావేశం కన్వీనర్ శ్రీ ఎల్. వేణుగోపాలరావు ప్రభృతులు సమావేశంలో ప్రసంగించారు

రాష్ట్ర సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల సంఘానికి శ్రీ జి. రామకృష్ణయ్య ఎన్నికయ్యారు. ఈ క్రింది వారిని సంఘకార్యవర్గానికి ఎన్నిక చేశారు.

ఉపాధ్యక్షులు : శ్రీయుతులు ఎమ్. వెంకటనారాయణ, పి. శేషారావి, కార్యదర్శి. కోశాధికారి : శ్రీ ఎల్. వేణుగోపాలరావు. సంయుక్త కార్యదర్శులు : శ్రీయుతులు కె. బ్రహ్మయ్య, ఎన్. నరసింహారావు, వి. లక్ష్మీనారాయణ.

ఆంధ్రజ్యోతి లో

కొత్త సీరియల్

వచ్చే ఆదివారంనుంచి ప్రారంభం

"స్వయంకృతం"

ప్రసిద్ధ హిందీ రచయిత శ్రీ ఆరిగపూడి రమేశ్ చౌదరిగారి హిందీ నవల "అపనీ కరణి" తెలుగు అనువాదం "స్వయంకృతం" వచ్చే ఆదివారం (ఆగస్టు 8 వ తేదీ) సంచికలో ప్రారంభమవుతుంది.

అనువాదకురాలు శ్రీమతి వానిరెడ్డి సీతాదేవి.

శ్రీ రమేశ్ చౌదరిగారి ఇతర నవలలవలెనే ఇదికూడా హిందీలో విశేష పాఠకాదరం పొందింది. అయిదువేల ప్రతులలో మొదటి ముద్రణ అమ్ముడై ద్వితీయ ముద్రణకు రానున్నది. స్వార్థపరురాలైన ఒక స్త్రీని ప్రధాన పాత్రగా చేసి రచించిన వ్యంగ్య నవల.

ఈ సీరియల్ ను మా పాఠకులు అభిమానించగలరని ఆశిస్తున్నాము.

ఎడిటర్, "ఆంధ్రజ్యోతి"

పెత్తందారు

"యథాశక్తిగా దీక్ష"

DA-24(73)/65.

కర్గిల్ రంగంలో భారత సైనికులపిరోచితకృత్యం

రక్షణ మంత్రి శ్రీ చావన్ ప్రశంస

కర్గిల్, ఆగస్టు 1—

కర్గిల్ రంగంలో భారత సేనలు విజయవంతంగా నిర్వహించిన సైనిక చర్యలు పాకిస్తాన్‌కు గుణపాఠం నేర్పాయని రక్షణ శాఖ మంత్రి శ్రీ వై. బి. చావన్ నే డిక్కడ తెలియ జేశారు.

ఈ కార్యకలాపాలలో పాల్గొన్న అధికారులను, జవానులను అభినందించడానికి ప్రత్యేకంగా ఆయన త్రివర్గాలనుంచి ఇక్కడకు వచ్చారు.

పాకిస్తాన్ సైన్యాలపై మన సైన్యాలు సాధించిన విజయానికి శౌర్యతాపని యావత్తు దేశం హర్షిస్తున్నదని ఆయన సైనికదళాలకు తెలియ జేశారు.

సైనికుల ఈ చర్య ప్రజలకు మన సైన్యంలో గల విశ్వాసాన్ని పెంపొందించిందన్నారు.

మన జవానులు, అధికారుల పిరోచిత కృత్యాలను తాను పత్రికా వార్తల ద్వారా తెలిసికొన్న ప్రభుత్వం తరఫున, ప్రజల తరఫున ప్రత్యేకించి అభినందించడానికి వచ్చానన్నారు.

1962 లో భారతదేశంపై చైనా దురాక్రమణ జరిపినప్పటినుంచి పాకిస్తాన్ చైనాతో వున్నితంగా ఉంటున్నదన్నారు.

కొద్దినెలల క్రితం పాకిస్తాన్ కచ్ ప్రాంతం దురాక్రమణ జరిపింది. అక్కడగల భారత సైన్యాలు వీరోచితంగా పోరాడాయి. ఏది ఏమయినా పాకిస్తాన్‌కు కొంత విజయం అభించింది.

దురాక్రమణ విధానాన్ని అవలంబిస్తే భారతదేశంతో యుద్ధం అనివార్యం కాగలదని భావించి పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ యుద్ధవిరమణ సంప్రదింపులకు అంగీకరించారు.

కర్గిల్ సైనిక కార్యకలాపాలు భారతీయ సైనిక పాటవాన్ని నిర్ధారణ చేశాయని ఆయన అన్నాడు. ఇందువల్ల దురాక్రమణను పూర్తిగా భగ్నచేయడానికి సంబంధించిన సన్నద్ధతం పాకిస్తాన్ త్వరగా జరిపిందని, ప్రస్తుతం పాక్ సైన్యాలన్నీ భగ్నచేశాయని శ్రీ చావన్ అన్నారు.

శ్రీ చావన్ ప్రసంగానికి ముందుగా పాకిస్తానీయుల మంచి భారత సైన్యాల స్వాదీన పరచుకున్న సామగ్రిని ఆయనకు చూపించారు. అందులో అనేకములైన ఆయుధాలు ఉన్నాయి. పెలిస్కోపులుకూడా ఉన్నాయి.

పాకిస్తానీయులకు వ్యతిరేకంగా దాడిని నిర్వహించిన అధికారి వాడు ఆహార పదార్థాలను వీడనాడారని కూడా చెప్పారు.

"వీరచక్ర" బహుమతులను పొందిన లెఫ్టినెంట్ రణబీర్‌సింగ్, సిపాయి బుధసింగ్‌లను మంత్రికి పరిచయం చేశారు.

బ్యాక్రాజ్యనమితి మిలిటరి పరిశీలకులను కూడా శ్రీ చావన్ కలుసుకున్నారు.

సైన్యాధిపతి జనరల్ జె. ఎన్ చౌధరి ఈ సందర్శనలో ప్రసంగించారు.

"జీతాలు పెంచాలి"

నిజాం నవాబుకు సర్ప్-ఇ-ఖాస్ ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 2— సర్ప్-ఇ-ఖాస్ (నిజాం నవాబు స్వంత ఆస్థి) చెందిన సుమారు 500 మంది ఉద్యోగులు తమ ఇబ్బందులను గురించి నవాబుకు ఒక మెమొరాండంను సమర్పించారనికి మొన్న కింగ్‌కోఠిపైపు ఊరేగింపుగా వచ్చారు.

కోఠి భవనం వద్ద ఈ ఊరేగింపును పోలీసులు అనివేశారు. ఒక ప్రతినిధి వర్గాన్ని మాత్రం అనుమతించారు. నవాబు ఆ ప్రతినిధి వర్గాన్ని కలుసుకోవడానికి నిరాకరించినందువల్ల వారు అధికారిని కలుసుకున్నారు. తరువాత ప్రదర్శకులు శాంతియుతంగా చెదరిపోయారు.

సెమొరాండంలో సర్ప్ ఇ-ఖాస్ ఉద్యోగుల పేర్కొన్న కోర్కెలలో ముఖ్యమైనవి జీతాలలో పెంపుదల.

టిబెట్‌లో చైనా విరంకుశ విధానం

ఢిల్లీలో వ్యతిరేక ప్రదర్శన

న్యూఢిల్లి, ఆగస్టు 1—టిబెట్‌లో చైనా విరంకుశ విధానానికి వ్యతిరేకంగా ఇక్కడి చైనా రాయబార కార్యాలయం ఎదుట టిబెట్ వ్యవహార కమిటీకి చెందిన 20 మంది కార్యకర్తలు నేడు ప్రదర్శన జరిపారు.

మేలురకపు బియ్యం ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 1— అధునిక సాంకేతిక పద్ధతులద్వారా బియ్యంలో మేలురకాన్ని ఉత్పత్తి చేయడం, దుబారాను అరికట్టడం ఆనేవి ప్రధానాంశాలుగా మైసూరులో ఈ నెల 19 వ తేదీనుంచి బియ్యం, పాటి ఉత్పత్తుల మీద జరిగే నాలుగు రోజుల గోష్ఠిలో చర్చిస్తారని తెలుస్తున్నది.

కేంద్ర ఆహార పరిశోధక సంస్థ, భారత ఆహార పరిశ్రమల సంఘాల సంయుక్త ఆధ్వర్యాన జరిగే ఈ గోష్ఠిలో దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి పెక్కు మంది ఆహార నిపుణులు పాల్గొంటారు.

అధునిక సాంకేతిక పరిజ్ఞానం సమయోగించి వివిధ దుబారాలను అరికట్టినట్లయితే సాదాపు 11 మిలియన్ టన్నుల బియ్యాన్ని పొదుపు చేయవచ్చునని అంచనాల వల్లశేలింది.

మిల్లు ఉత్పత్తులను అభివృద్ధిపరచడం వల్ల కరమైన వాటిగా అభివృద్ధిచేయడానికి, బియ్యంనుంచి వచ్చే ఇతర పదార్థాలను సంపూర్ణంగా వినియోగించడానికి ఆధునిక పరిశోధనలద్వారా పరిశీలిస్తున్నారు.

బియ్యం బిల్వంలో 10 శాతం నుంచి 15శాతం వరకు పొడగుణ. కొన్ని సూక్ష్మ జీవులవల్ల పాడై పోతున్నాయని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. నిల్వ చేయడంలో పరిణామ పద్ధతుల నవలంబించడం కారణంగాను, రవాణా వల్లను నష్టమయ్యేది చాలా స్వల్పమని తెలుస్తున్నది.

సాంకేతిక, ఆర్థిక కారణాల ప్రాతిపదికపై బియ్యంను పర పట్టి చే పద్ధతులను పునర్వ్యవస్థీకరించే విషయాన్ని కూడా ఈ నాలుగు రోజుల గోష్ఠిలో చర్చిస్తారు.

బలవర్ధక ఆహార పథకం

సలహా సంఘంచే పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 1—బలవర్ధక ఆహారాన్ని మెరుగుపరచడానికి సంబంధించిన సమగ్ర ప్రణాళికను మంగళవారం ఇక్కడ సమావేశం కానున్న జాతీయ బలవర్ధక ఆహార సలహా సంఘం పరిశీలిస్తుంది.

సమావేశానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ అధ్యక్షత వహిస్తుంది. సమూలాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. దే ప్రారంభోత్సవం చేస్తారు.

కాయ ధాన్యాలు - పప్పులు - పాల అవసరాలను, అవి అభ్యర్థిస్తున్న రీతిని వీటి రెండిటిగల వ్యత్యాసాన్ని పరిశీలించి సరిదిద్దు చేయడం జరుగుతుంది. లోటును తీర్చి చేయడానికి, వాటి ఉత్పత్తిని మెరుగు పరచడానికి మార్గాలు సూచిస్తారు.

రాష్ట్ర ప్రణాళికలో ఉద్యోగకల్పన లక్ష్యం

పూర్తిగా నెరవేరబోదని వెల్లడి

వ్యవసాయరంగంలో రెండు లక్షల కొత్త ఉద్యోగాలు కల్పించలేకపోయినట్టు శ్రీ పి. వి. నరసింహారావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 2—

మొదట నిర్ణయించుకున్న ప్రకారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద తొమ్మిది లక్షల ఎకరాలను సాగులోకి తేలేకపోయినందున తృతీయ ప్రణాళికాంతానికి వ్యవసాయరంగంలో రెండు లక్షల మందికి పని లభించదని నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ ఎన్. వేమయ్య అడిగిన ప్రశ్నకు (ఎన్. హెచ్ అండ్ కె. ఇండస్ట్రీస్) ముఖ్యమంత్రి తరఫున రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమాధానమిస్తూ, ఉద్యోగావకాశాల కొరత ముఖ్యంగా వ్యవసాయరంగంలో ఏర్పడుతుందని, తృతీయ ప్రణాళికాంతానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద తొమ్మిది లక్షల ఎకరాల భూమిని సాగులోకి తీసుకువచ్చి రాలేకపోవడమే దీనికి కారణమని వివరించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ తృతీయ ప్రణాళిక క్రింద అంచనాలలోవున్న అంగన్‌వాడీల సంఖ్యను పెంచడం విషయంలో ప్రభుత్వ శాఖవారు అందజేసిన సమాచారం సమగ్రంగా లేదని అంగీకరించారు.

బ్యాలెట్ పెట్టెల వ్యవహారం

"అల్విన్ మెటల్ వర్క్స్" కంపెనీలో తయారు చేస్తున్న బ్యాలెట్ పెట్టెలు లోపభూయిష్టంగా వున్నవని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. ఈ పెట్టెల ధరల విషయంలో కూడా సభ్యులు విమర్శించారు.

శ్రీ జంగం వెంకటరావు (కాంగ్రెసు) అడిగిన ప్రశ్నకు న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమాధానమిస్తూ బ్యాలెట్ పెట్టెలను పెంచడాన్ని నిలిపివేసి తన్మధ్యలో హైదరాబాద్‌లోని ఒక కంపెనీకి

హైదరాబాద్ టెలిఫోన్ జిల్లా
రిటైర్ స్టేషన్ అసిస్టెంట్స్
రిక్రూట్ మెంట్ - 1966.

రిటైర్ స్టేషన్ అసిస్టెంట్ల కేడర్‌కు రిక్రూట్ చేయబడిన దరఖాస్తులు కోరబడుతున్నవి. జీతం:. 150-5-160-8-240-ఇబి-8-280-10-300 కాకపామాన్యులవెన్నులు.

అర్హతలు:. ఏకిత్స. మాథమెటిక్స్‌లలో 40 శాతానికి తక్కువ మార్కులు కాకుండా ఇంటర్మీడియట్‌గాని తత్సమాన పరీక్షగాని గుర్తింపబడిన ఏ యూనివర్సిటీలో నయినను మూడేళ్ళ డిగ్రీ కోర్సులో మొదటి సంవత్సరంగాని, గుర్తింపబడిన ఏ యూనివర్సిటీలోనయినా ఏకిక్స్ మాథమెటిక్స్ సబ్జెక్టుగా ప్రీ ఇంజినీరింగ్ పరీక్షగాని గుర్తింపబడిన యూనివర్సిటీ ప్రవేశంచేసి ఏ ఉక్క ఇంజినీరింగ్ డిప్లొమాకాగాని ఉత్తీర్ణులయి వుండకలెరు.

వయస్సు:. 1.1.65 నాటికి 18 యేళ్ళకు లోపుగాని 24 ఏళ్ళకు మించిగాని వుండరాదు షెడ్యూల్డ్ కులాలు, తెగల అభ్యర్థుల విషయంలో గరిష్ఠ వయోపరిమితి అయిదు సంవత్సరాల వరకు తగ్గించబడుతుంది అభ్యర్థులకు ఇచ్చిన సూచనలలో వివరించబడిన కొన్ని తరగతులవారికి కూడా గరిష్ఠ వయో పరిమితి సడలించబడుతుంది

ఎన్నిక:. షెడ్యూల్డు కులాలవారికి, తెగలవారికి గల కేటాయింపులనుబట్టి ఇంటర్ మీడియట్‌గాని తత్సమాన పరీక్షయందుగాని పొందిన మార్కులు, ఉన్నత విద్యార్హతలకు పెట్టిన ఇవ్వబడిన బోనస్ మార్కులను బట్టి లభిన అభ్యర్థులను అర్హతక్రమంగా ఎన్నుకోవడం జరుగుతుంది. శిక్షణ:. ఎన్నికయిన రిటైర్ స్టేషన్ అసిస్టెంట్ అభ్యర్థులకు 8 మాసాలపాటు శిక్షణ ఇవ్వబడుతుంది.

ఖాళీల సంఖ్య:. 7 ఖాళీలలోను ఒకటి షెడ్యూల్డు తెగవారికి రెండు షెడ్యూల్డు కులాలకు రిజర్వు చేయబడ్డాయి. అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తుఫారములను క్రాసు చేయబడిన 5రూ పైగల ఇండియన్ పోస్టల్ ఆర్డర్ ద్వారాగాని బోర్డు ఆఫీసులోగాని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసులో నిర్దేశించిన విధానంలో అభ్యర్థులకు ఉచితంగా లభించే ఖాళీ కాగితం ద్వారాగాని జిల్లా మేనేజర్ టెలిఫోన్స్ హైదరాబాద్-33 ఆఫీసునుంచి తెప్పించుకోవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలతో కోరిన డాక్యుమెంట్లను జతపరచి ఉన్నతాధికారి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి కార్యాలయాల ద్వారాగాని జిల్లా మేనేజర్ టెలిఫోన్స్ హైదరాబాద్-33 కార్యాలయానికి 31-8-65 తేదీనాటికి చేరునట్లు పంపవలెను. ప్రభుత్వోద్యోగులు పై అధికారుల ద్వారా దరఖాస్తు చేయవలెను. సరిగా లేని దరఖాస్తు ఫారాలు అలక్ష్యంగా చేసిన ఫారాలు నిరాకరించబడతాయి. DA-6(232)/65

లక్షకు పైగా జనాభాగల పట్టణాలలో రేషనింగ్

ఆహార మండలాలను కొనసాగించడానికి ఉన్నత స్థాయిసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

లక్ష, లక్షకుమించిన జనాభాగల నగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెట్టాలని ఆహార విషయాల ఉన్నత స్థాయి విధాన నిర్ణాయక సంఘం నేడు నిశ్చయించింది.

నల్లబజారు వ్యాపారాలను నిరోధించడానికి ఆహార రంగంలో కొరత తప్పనిసరి అందరా దృష్ట్యా ఉన్నత స్థాయి విధాన నిర్ణాయక సంఘం జాతీయ ఆహార విధానంపై సూచించిన ప్రతిపాదనలను రూపొందిస్తూ త్వరలో మూడు లక్షణ, అంతకు పైబడిన జనాభా గల నగరాలలో చట్టబద్ధరేషనింగును ప్రవేశపెట్టవలసి వుంటుందని సూచించారు. ఇదే విధానాన్ని 12, 15 నెలలో లక్ష అంతకు పై బడిన పట్టణాలకు కూడా వర్తింపజేయ వలసి వుంటుందని సూచించారు. ప్రతిపాదనలలో పేర్కొన్నారు.

ప్రధాని శ్రీ శాస్త్రి నేతృత్వంలో ప్రసంగించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం పత్రికలవారితో మాట్లాడుతూ నేటి సమావేశం సిఫారసులను ఈ నెల 8 వ తేదీన జరిగే ముఖ్యమంత్రుల వద్దకు పరిశీస్తారని, దాని తర్వాత కేంద్ర మంత్రివర్గంకూడా పరిశీలించిన పిదప తుది నిర్ణయం గైకొనడం జరగుతుందని అన్నారు. కమిటీ ఏకగ్రీవంగా జరిగినట్టు ప్రధాని శ్రీ శాస్త్రి పత్రికలవారితో మాట్లాడుతూ తెలిపారు.

ఆహార మండలాలు: యథాతథ స్థితి

ప్రస్తుతంవున్న ఆహార మండలాలను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఒక ఆహార మండలం యథాతథంగా కొంతకాలం కొనసాగించాలని మొదటి దశలో పెద్ద పట్టణాలలో రేషనింగ్ ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు.

వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయం సంఘం సహాయంతో ప్రణాళిక సంఘం రాష్ట్రాల మిగులు, కొరతలనివయం నిర్ణయించాలని సిఫారసు చేయడం జరిగింది. అయితే ధాన్య సేకరణ విధానాలను ఆయా రాష్ట్రాలు నిర్ణయించుకొని నిర్ణయించిన లక్ష్యం మేరకు ధాన్యాన్ని సేకరించాలని నిర్ణయించారు.

ఈ సందర్భంలో ఏదైనా రాష్ట్రాలు ధాన్య సేకరణకు గుత్తాధిపత్యం వహించ సంకల్పించిన పక్షంతో ఆ విధంగా చేయడానికి ఆ రాష్ట్రానికి స్వేచ్ఛ నిచ్చారు.

వ్యవసాయ ఉత్పత్తులకు గరిష్ఠ ధరలను నిర్ణయించవలసివస్తే లేదని వ్యవసాయ వస్తువుల ధరల సంఘం సిఫారసులో ఉన్న ఆ స్థాయివిధాన నిర్ణయసంఘం నిశీతరించలేదు.

ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఆహార మండలంగా వుండడం దృష్ట్యా ఒక మండలంనుంచి మరొక మండలానికి ఆహారధాన్యాలు సరఫరా చేయవలసి వుండడం దృష్ట్యా గరిష్ఠ ధరలను నిర్ణయించవలసిన అవసరత వున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ దర్శ ఆ సంఘంతో సంప్రదించిన పిదప చేయడం జరుగుతుంది.

పెద్దనగరాలలో రేషనింగ్ ప్రవేశపెట్టడానికి ఇంకా ఒకరోజు నిర్ణయించలేదు. పట్టణాలాన్ని దృష్టిలో వుంచుకొని దానిని నిర్ణయిస్తారు.

కరదినసెల బెంగుళూరులో జరిగిన ముఖ్యమంత్రులసభ, దీర్ఘకాలిక, ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన ఆహార విధానాన్ని నిర్ణయించడానికి తీ సంఘాన్ని నియమించారు.

వచ్చే 12 నుంచి 15 నెలల వరకు సాధారణ ఆహార విధానంపై నిర్ణయించడానికి ఉన్నత స్థాయి ఆహార విధాన నిర్ణయ సంఘం కేంద్రీకరించినదని, దాని విధానానికి సంబంధించిన సూచనలను చేసినదని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ఉన్నత స్థాయి సంఘం సమావేశానికి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, సౌరాష్ట్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మద్రాసు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి తరఫున ఆహార శాఖ మంత్రి హాజరయ్యారు.

వీరితోపాటు కేంద్ర హోంమంత్రి శ్రీ నందా, అర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా, ప్రణాళిక సంఘం సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, కేంద్ర ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ భగత్, కొన్ని రాష్ట్రాల ఆహార మంత్రులు కూడా హాజరయారు.

రేషనింగ్ అనుసరించే వ్యయాన్ని కేంద్రం భరించాలని రాష్ట్రాల ప్రతినిధులు ఏకగ్రీవాభిప్రాయం వ్యక్తపరచారు. దానివల్ల పాలిత ఆయా పట్టణాలలోని జనాలో తలసరిగా రెండునుంచి రెండున్నర రూపాయల వరకు వ్యయం కాగలదని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

చిన్న పట్టణాలలో రేషనింగ్

"పారిశ్రామిక కార్మికులు అధికంగావున్న ప్రాంతాలలో" అయిన పేరు, లక్షజనాభావాలు గల ఇతర పట్టణాలలో లాంచనప్రాయంగా రేషనింగ్ ప్రవేశ పెట్టాలని కూడా సిఫారసు చేయడం జరిగినట్టు శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

రోజుకు తలవారి 12 ఔన్సుల బియ్యం, గోధుమ రేషనింగ్ ప్రవేశపెట్టిన నగరంలో పనులు చేస్తారు. లాంచనప్రాయంగా రేషనింగ్ ప్రవేశ పెట్టినట్లయితే కనీసం తలవారీ 12 ఔన్సుల ఆహార ధాన్యాలను తలవారీ 12 ఔన్సుల ఆహార ధాన్యాలను లక్షకుమించిన జనాభాగల నగరాలకు వర్తిస్తుంది.

బియ్యం అధికంగా వినియోగించే ప్రాంతాలలో రోజుకు ఎనిమిది ఔన్సుల బియ్యం సప్లయిచేస్తారు.

అసరాల సప్లయి

అసరాలపై ఎట్టి ఆంక్షలు వుండరాదని సిఫారసు చేశారు. ఉలవలు, మినుములవంటి రాటి విషయంలోకూడా ఆంక్షలు వుండరాదని అభిప్రాయం వెలిబుచ్చారు.

ఆహారపరిస్థితిని ఎదుర్కొనడానికి గల వివిధ ప్రత్యామ్నాయ మార్గాలను గత రెండురోజులలో తాము పరిశీలించామని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. చతుర్థ ప్రణాళికాంతం వరకు కొరత కొనసాగుతుందనే దృష్ట్యా పరిశీలించడం జరిగిందన్నారు.

దోపవర్తక స్థాయిలో ప్రభుత్వ వాణిజ్య గుత్తాధికారానికి సంబంధించి ప్రశ్నను సంఘం వారు పరిశీలించారని దానిని నాగా పరిశీలించామని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

మిగులు మొత్తాన్ని యావత్తు సేకరించి వినియోగదారులకు సరిసమాన ప్రాతిపదికపై సంపకంచేయడం విద్యా తరిశ్శాల మంచిదయినా అవరణకు సంబంధించిన చిక్కులు చాలా ఉండగలవన్నారు.

తెలుగు, ఉర్దూలపై చిన్నచూపు

శ్రీ వావిలాల విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2. ప్రాంతీయ భాషలైన తెలుగు, ఉర్దూ భాషలపట్ల రాష్ట్ర గవర్నర్‌కు సమాత్రం ఆదరణ ఉన్నట్లుగా గోచరించడం లేదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

గవర్నర్ ప్రసంగానికి అభినందన తెలిపే తీర్మానంపై ప్రసంగిస్తూ రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు తెలుగు, ఉర్దూ పత్రికలకు చెందిన ప్రతినిధులను గవర్నర్ ఆహ్వానించక పోవడంవారికి అభిమానులయెడ ఆదరణ లేదని వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఈ విధంగా పిలవకపోవడం ఆ యా భాషలను అగౌరవ పరచడమౌతుంది. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పవలసి ఉంటుంది" అని అన్నారు.

శ్రీ ఎస్.పి. చొప్రావృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 2— ఎగుమతి, దిగుమతుల రిజర్వ్‌బ్యాంకు చీఫ్ కంట్రోలర్ శ్రీ ఎస్.పి. చోప్రా నిన్న మద్రాసు నుంచి రాగానే పాలం విమానాశ్రయంలో దివిపోయాడు

విమానం నుంచి బయటకువచ్చి విమానాశ్రయం భవనంవైపు వస్తున్నప్పుడు ఆయన పడిపోయి మరణించారని తెలుస్తున్నది.

ఎగుమతి దిగుమతుల చీఫ్ కంట్రోల్ అధికారులో విధాన విభాగానికి ఆయన అధిపతిగా పనిచేస్తున్నారు. ఎఫిమ్ సలహా సంఘం సమావేశానికి హాజరుకావడానికి మద్రాసు వెళ్ళారు ఆయన వయస్సు 52 సంవత్సరాలు.

ప్రతిపక్షాల వైఖరిపై కాంగ్రెసు అధ్యక్షుని సశేత విమర్శ

వెల్లూరు, ఆగస్టు 1—

కాంగ్రెస్‌పార్టీని గద్దెనుంచి దింపడానికి విభిన్నమైన మౌలికసిద్ధాంతాలుకల ప్రతిపక్షాలు అక్రమకూటంగా ఏర్పడి నాయని, సాంఘిక, ఆర్థిక అసమానతను రూపుమాపడానికి తమ పార్టీ అంకితమైందని అధ్యక్షుడు శ్రీ కామరాజ్ మొన్న కాయినాదపురంలో నెహ్రూ స్మారక మందిరానికి ప్రారంభోత్సవంచేస్తూ తెలియచేశారు.

మలతత్వ, విచ్ఛిన్నకర శక్తులను ఎదిరించడానికి ప్రజల సమైక్యతలో ఎట్టి అలసత మనికి రాదని ఆయన హెచ్చరించారు.

సామ్రాజ్యవాదులు తమ లక్ష్య సాధనకు జాతి వివక్షతను, బలీయమైన ఆయుధంగా ఉపయోగించేవారని అన్నారు. జాతి వివక్షత తాము వ్యతిరేకమని ఒకప్పుడు చెప్పుకు వచ్చిన కమ్యూనిస్టులు, చైనా కమ్యూనిస్టులు మంచి సాధనా నేర్పరులని, ఆసియా దేశాలలో జాతి వివక్షతను పురికొల్పుతున్నారని ఆయన అన్నారు.

ఈ ప్రమాదాన్ని ఇక్కడ ప్రజలు గుర్తించాలని, విద్రోహ కరిశోరణలను అణిలివేయాలనీ ఆయన హెచ్చరించారు.

"నేడు మనం ఒకటిగా ఉన్నాం. కష్టపడి సంపాదించిన స్వాతంత్ర్యాన్ని కాపాడాలి" అని ఆయన అన్నారు.

కచ్ ఒప్పందానికి వ్యతిరేక ప్రదర్శన

ఇండోర్, ఆగస్టు 1— నగర మునిసిపల్ పరిధిలలో ఊరేగింపులు, బహిరంగ సభలు జరపరాదని నిషేధిస్తూ నేటి ఉదయం జిల్లా మేజిస్ట్రేట్ జారీచేసిన 144వ సెక్షన్‌ను ఉత్తర్వును ఉల్లంఘించినందుకు, కొట్లాటలలో పాల్గొనినందుకు నేడు పోలీసులు 44 మందిని అరెస్టుచేశారు.

ఈ ఉత్తర్వుకు జారీలోపాలు అమలులో ఉంటుంది. కచ్ ఒప్పందానికి వ్యతిరేకంగా సంయుక్త పోరాటపక్ష పార్టీవారు సమ్మెచేయాలని చేసిన పిలుపు మేరకు ఇక్కడ నగరంలో పెక్కుచోట్ల కాళ్ళు తుడ్వడంవంటి అల్లరులు జరిగాయి.

ఒరిస్సా నదుల వరదలు

కటక్, ఆగస్టు 1—భారీవర్షాల కారణంగా ఒరిస్సాలో నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. సువర్ణరేఖానది ప్రమాద స్థాయి దాటేందని అధికార ప్రతినిధి మొన్న తెలియజేశారు.

వైతరణి, బ్రాహ్మణి నదులు ప్రమాద స్థాయిదాటి ప్రవహిస్తున్నాయి. వరాంది నదికి వరద వచ్చింది. మహానది ప్రమాదస్థాయికి తక్కువగానే ఉంది.

వ్యవసాయ కూలీల జీవన ప్రమాణాల పెంపుదలకు చర్యలు

—ఢిల్లీ గోష్ఠిలో ఉపరాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

దేశ సత్వర ఆర్థికాభివృద్ధికి వ్యవసాయ కూలీల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం, వారు అనుభవిస్తున్న సాంఘిక అసమానత్వాన్ని తొలగించడం ప్రధాన కర్తవ్యమని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నే డిక్కడ తెలియజేశారు.

దేశంలోగల కార్మికులలో వ్యవసాయ రంగంలోని కూలీలు అధికంగా ఉన్నారన్నారు. 1961 నాటికి వీరు మూడు కోట్లకు పైనే ఉన్నారు. అభివృద్ధితో కూడిన సహకార గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సమాజంలోని దిగువ వర్గాలు ప్రత్యేకించి వ్యవసాయ కూలీలు మిగిలినవారితో సరిసమాన స్థాయికి సత్వరంగా తీసుకురావడానికి తగిన పరిస్థితులను నెలకొల్పాలన్నారు.

వ్యవసాయ కూలీలకు సంబంధించి ఏర్పాటుచేసిన అఖిలభారత గోష్ఠికి ఉపరాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు.

గ్రామీణ ప్రాంతాలలోగల అంగబలం సహకరించుకునే ప్రాతిపదికపై వ్యవసాయాన్ని అభివృద్ధి చేయకుండా, స్థానిక వనరులను అధికంగా వినియోగించుకోవడంద్వారా దేశం త్వరితగతిని ఆర్థికాభివృద్ధిని చేకూర్చుకోవలేనని గత మూడు ప్రణాళికల అనుభవం స్పష్టపరచన్నదని ఆయన అన్నారు.

వ్యవసాయ కార్మికులగల సాధక బాధకాలను ఆయన వివరించారు. జనాభా పెరుగుదలవల్ల వీరు చిక్కులకు గురవుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

వ్యవసాయ కూలీల చిక్కులను తగ్గించడానికి ప్రభుత్వం అనేక చర్యలను తీసుకున్నది.

వేతనాలకు, సామాజిక విషయాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలన్నారు.

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని నిరుద్యోగ సమస్యను దీర్ఘకాలంగా అనేకమైన రిస్క్ పథకాల ద్వారా పరిష్కరించాలన్నారు

ప్రణాళికల సమన్వరించి వివిధ పథకాలను సమన్వయ మార్గంలో అమలు జరిగే విధంగా చూడడం గ్రామీణ ప్రాంతంలో ఉద్యోగ సృష్టి ఏర్పాటుకు ఒక మార్గం కాగలదన్నారు.

వ్యవసాయ కూలీల స్థితిగతులను ప్రస్తావిస్తూ తక్షణం చేయడంవల్ల పరిస్థితులు మెరుగు కాగలవని, పట్టిష్టంగా వాటి విలువలు పరచడంవల్ల పరిణామం చేకూరగలదని ఆయన అన్నారు.

భూమిలేని కూలీలకు, ఇళ్ళ స్థలాలు మంజూరు చేయడం, గ్రామీణ సహకార సంఘాలను ఏర్పాటు చేయడం, సమాజాభివృద్ధి పథకాలకు అమలు జరపడంవంటి దర్యాప్తు ప్రస్తుతం ప్రభుత్వం చేస్తున్నదన్నారు.

ప్రణాళికలో విద్యను సంస్కృతిని పెంపొందించడంపై శ్రద్ధవహించాలన్నారు.

వ్యవసాయ కూలీల జీవన పరిస్థితులపై పరిశీలనజరపడంలోగల ప్రాధాన్యాన్ని ఆయన వివరించారు.

సంజీవయ్య ప్రసంగం

గ్రామీణ కార్మికులకు ఆర్థిక సాంఘికపరిస్థితులను మెరుగుపరచడంలోగల చిక్కులను తొలగించడానికి అందరు కృషి చేయాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ కూలీలు అధికంగా ఉన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచిన్నట్టు ఈ దేశ కార్యక్రమాల ప్రయోజనాలు ఎక్కువగా పరిశ్రమల కార్మికులకు లభిస్తున్నాయన్నారు.

వ్యవసాయ కూలీలు సంఘటితంగా లేకపోవడం ఇందుకు కారణంగా వివరించారు.

గ్రామీణ కూలీల సమస్యలను ఆయన ప్రస్తావించారు.

పేద కూలీలు సత్వరంగా పునర్వ్యవస్థీకరించాలని, కొన్ని ప్రాంతాలలో ఒక రూపాయి కన్నా ఎక్కువ కూలి ఇస్తున్నారని అన్నారు.

కూలీల కనీస అవసరాలను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు.

వ్యవసాయ కూలీలకు సంబంధించిన ఉపాధి సమస్యలపై ఆయన తన స్వాగతోపన్యాసంలో ప్రసంగించారు.

చిన్నశింగమాల ప్రాథమిక పాఠశాల

నూతనభవనానికి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, ఆగస్టు 2—కాళహస్తి సంస్థానాయతీ సమితి చిన్న శింగమాల గ్రామం ప్రాథమిక పాఠశాల నూతన భవనానికి ముదివేర్ అధ్యక్షులు శ్రీ ఆర్. పి. మాధవరావు ఇటీవల ప్రారంభోత్సవంచేశారు. తొట్టంచేడు సమితి ప్రెసిడెంట్ శ్రీ ఎ. రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. సంస్థానాయతీ అధ్యక్షులు శ్రీ ముదిరెడ్డి అహూతులకు స్వాగతం పలికారు. శ్రీయుతులు రామకృష్ణారెడ్డి, నరసింహారావు, మాధవరావు ప్రాథమిక విద్యాభివృద్ధికి కొన్ని సూచనలు చేశారు. శ్రీ చిన్నతాపిరెడ్డి గ్రామస్థుల పరిస్థితులు వివరించారు.

కె. ఓ. మల్ల

సారస్వతం ద్వారా జీవితానికి వెలుగు

విజయపురి, ఆగస్టు 2 — నాగార్జున సారస్వత సాంస్కృతిక సమితి సమావేశం నూపరింపెండింగ్ ఇంజనీర్ శ్రీ కె. రామబ్రహ్మం అధ్యక్షతన మొన్న జరిగినది. శ్రీ వి. వి. ఎల్. నరసింహారావు సమావేశంలో ప్రసంగిస్తూ సాంస్కృతి జీవనవిధానానికి ప్రతిబింబం. వేదశాస్త్రం, కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు మనిషి మానసిక ఔన్నత్యాన్ని సూచిస్తాయి. వియుక్తబద్ధ ప్రవర్తనకి బలం చేకూరుతుంది. సంగీతం, చిత్రలేఖనం, నృత్యం తదితర లలిత కళలు సాంస్కృతిక సౌధాలకు వెదజల్లుతాయి. జీవితానికి కొత్తవెలుగు ప్రసాదించే సారస్వతమే సంస్కృతికి చిహ్నం కాగలుగుతుంది" అన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం
నోటిఫికేషన్

ఈ నెలగల సెప్టెంబరులో జరగవలసిన పరీక్షలు వాటికి తేదీలుగా పేర్కొన్న తేదీలందు ప్రారంభ మవుతాయి. పరీక్షలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు, వారు ఎన్నికచేసుకున్న పరీక్షా కేంద్రాలకు మూడు రోజుల ముందుగానే చేరుకొని, ఆ కేంద్రం నూపరింటెండెంటుకు పరిచయ లెటర్ సీసన్ పట్టికెట్లను చూపి హాల్ టిక్కెట్లను స్వయంగా పొందవలెను.

మెట్రిక్యులేషన్ ఓరియంటల్ టైటిల్స్ బి.ఏ.,(ఓఆర్) గ్రాజువేషన్ బి.యస్.సి.(ఓఆర్) మరియు బి.కాం.(ఓఆర్) గ్రాజువేషన్	13.9.1965
బి.ఏ., బి.ఎస్.సి బి.కాం. (రిపైట్ రెగ్యులేషన్స్) మొదటివంతత్సరాంతమునకు	6.9.1965
ఎడిటో. రెండవ వంతత్సరాంతమునకు	11.9.1965
ప్రీయూనివర్సిటీ బి.ఎ, బి ఎస్ సి, బి.కాం (న్యూరెగ్యులేషన్స్)	13 9.1965
	6.9.1965

(బై ఆర్డర్)

యూనివర్సిటీ ఆఫీసు వాలేరు
తి. 28.7.65

పి.వి.వి శేషగిరి రిజిస్ట్రార్

వర్గీకృత ప్రకటనలు

కావలెను

గుంటూరు జిల్లా పాలపర్తి (P. o) శ్రీ నారాయణ హైస్కూలుకు 1. సైన్స్ B.Sc, B.Ed., (లెక్కలతో). 1. రెండవ గ్రేడు తెలుగుపండితుడు, 1. డ్రాయింగు టీచరు వెంటనే కావలయును. పూర్తి అర్హతలులేనివారుకూడ దరఖాస్తులు చేయవచ్చును.
— కరస్పాండెంటు

ప్రకటన

గుంటూరు జిల్లా ఒంగోలు తాలూకాకు సంబంధించిన యర్జర్ల గ్రామ కాపురస్తులు అయిన కొత్త వీరయ్య భార్య పేరమ్మ భర్తకు షుమారు వయస్సు 75 సంవత్సరముల కాబట్టి నా భర్తకు మతి స్థిమితము లేదు కనుక యీ పున్న ఆస్తి మొత్తము యితరులకుచేయదలంచినారు. గనుకయీ ఆస్తి మొత్తం లోగడ నేను నా భర్తఅయిన కొత్త వీరయ్యకలసి పెంచుకొన్న కుమారుడు చుంచు వెంకటసుబ్బయ్యకు, నాకు దక్కవలతలకు చెల్లరాదు కాబట్టి యిందు మూలముగా తెలపడమయినది. యీ ఆస్తి వారసులు గూడ చెల్లరాదు యిందుమూలముగా తెలపడమైనది.

అయిన చేయరాలు, కొత్త పేరమ్మ.

పెండరు నోటీసు

రామచంద్రపురం మున్సిపాలిటీ

రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిలయందు మాన్యమవుగల ప్రాథమిక పాఠశాలలకుర్చీలు, బ్రాయర్లు. నేలపీటలు మరియు బెంచీలు తయారు చేయుటకు గాను ది 17.8.1965 వ తేదీ మంగళవారం సాయంత్రం గం.4.00 లవరకు మున్సిపల్ సెక్రటరీ వారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు తీసుకొనబడును. స్పెసిఫికేషనులు యితర వివరములు మున్సిపల్ ఆఫీసు పని చేయు వేళల పొందవచ్చును. మున్సిపల్ ట్రజరీలో రు 1.00 చెల్లించి టెండరు షెడ్యూలు పొందవచ్చును. దరావతు సొమ్ము రు 150/-.

(సం) ఆర్. రామారావు, సెక్రటరీ,
రామచంద్రపురం మున్సిపాలిటీ.

టెండరు

విజయవాడ తాలూకా చినపులిపాక గ్రామ పంచాయతీలో యీ దిగువ పర్కు చేయబడిన గాను సీల్డు టెండర్లు ది. 16.8.65 వ తేదీ సాయంత్రం 4.00 గంటలపర్కు గ్రామ పంచాయతీ ప్రెసిడెంటు గారిచే పంచాయతీ ఆఫీసువద్ద తీసుకొనబడును. అదే రోజు సాయంత్రము 5.00 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరవబడును. దరావతు చెల్లించిన టెండర్లు స్వీకరింపబడవు. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసు పని చేయుకాలములో తెల్సుకొనవలెను.

పర్కు పేరు :	కన్వర్షన్స్ అప్ పంచాయతీ ఆఫీస్ బిల్డింగ్ ఎట్ చినపులిపాక,
ఎస్టిమేటు మొత్తం :	రు. 5000/-
దరావతు మొత్తం :	రు. 250/-

ప్రెసిడెంటు,
పంచాయతీకోర్టు, చినపులిపాక.

తైచుంగ్ నేటివ్-1 పట్టు బళ్లారిలో ఆసక్తి

"మూడు టన్నుల క్లబ్" ఆదర్శంగా ఆంధ్ర రైతు సంఘం స్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బళ్లారి, ఆగస్టు 2—

ఇటీవల విజయవాడలో స్థాపించిన "మూడు టన్నుల క్లబ్" ఆదర్శంగా ఇక్కడ మొన్న "ఆంధ్ర రైతు సంఘం" స్థాపించారు.

సంఘం అధ్యక్షులుగా శ్రీ కామినేని అప్పణ్ణరావు, కార్యదర్శిగా శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావు, మరి 11 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సంఘానికి సంకేతిక సలహాదారుగా తుంగభద్ర ప్రాజెక్టు రిటైర్డు అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ వి. రామయ్య వ్యవహరిస్తారు. ఈ సంఘం స్థాపనకు శ్రీ కె. వి. వీరేశానంద తీవ్ర కృషి గావించారు.

బెంగుళూరు "ఎఫ్" పరిశోధన కేంద్రం నుంచి "తైచుంగ్ నేటివ్-1" వరి వంగడం తెచ్చి ఈ సీజన్‌లోనే దుక్కిదాపికి వీరు నిర్ణయించారు.

బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి సకాలంలో ఎరువులను సక్రమ పద్ధతిలో అందచేయవలసిందిగా మైసూర్ రాష్ట్ర ప్రభుత్వానికి వీరు విజ్ఞప్తిచేశారు.

ప్రయోగ క్షేత్రాలను నిర్వహించి, అధికోత్పత్తి సాధించడమే "ఆంధ్ర రైతు సంఘం" స్థాపన ముఖ్యోద్దేశమని వీరు స్పష్టం చేశారు.

కాకినాడ లయన్సు క్లబ్బు కృషి

బాలవాటిక, ధర్మ వైద్యశాల స్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఆగస్టు 2—కాకినాడ ఇంజనీరింగ్ కాలేజీ లెక్చరర్ శ్రీ యం. సత్యరాయుడు కాకినాడ లయన్సుక్లబ్బు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ ఎన్. సీతయ్య భాస్కర్ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. "అనందమహల్"లో జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ టి.వి.రంగారావు అధ్యక్షత వహించారు.

లయన్ రమణమ్ నూతన కార్యవర్గపు బాధ్యతలను తదితర నిర్వహించిన తరువాత కొత్త కార్యవర్గాన్ని ప్రతిష్ఠాపించారు ఈ సందర్భములో జిల్లాకలెక్టరు శ్రీ యం. అనకాపల్లి "ఆనందమహల్"లోలయన్స్ క్లబ్బువారి పిల్లల పార్కుకు ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్రయూనివర్సిటీ మాజీవైస్-ఛాన్సలర్ శ్రీ ఒక్కరాజు సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశములో లయన్స్ వారి ధర్మ వైద్య శాలకు ప్రారంభోత్సవం చేశారు.

రాజా సైకిల్ స్టోర్స్ యజమాని శ్రీ సుబ్బరాజు క్లబ్బుకు బహూకరించిన 1500రూ విలువగల సైకిళ్లను శ్రీ ఎన్. సీతయ్యభాస్కర్ కలెక్టర్ అనకాపల్లి వయారుకు కోరాడు కలెక్టర్ ఆ క్లబ్బును క్లబ్బు అధ్యక్షులు శ్రీ సర్వారాయుడుకు అందజేశారు.

క్లబ్బు తరపున ఇటీవల కాకినాడలో అగ్నిప్రమాదానికి గురియైన భాధితులకు అందజేయవలసినదిగా క్లబ్బు కార్యదర్శి శ్రీ విజయ భాస్కర్ 116 రు. కలెక్టరుకు అందజేశారు

శ్రీ బి. వి. సుబ్బారావు, శ్రీ వి. సుబ్బారావులను సూనత వక్తులుగా లయన్ రఘురామ్ నియమించారు. శ్రీ సర్వారాయుడు లయన్ క్లబ్బు సేవలను గురించి వివరించి వర్తిజల సహకారాన్ని అర్థించారు. కలెక్టర్ తన వ్యాసంగంలో లయన్స్ క్లబ్బు రోటరీ క్లబ్బులు పోటీపడి సమేమ కార్యక్రమాలను చేపడుతున్నారు.

ముణకపండ్ల మహాలక్ష్మమ్మ ఎండోమెంటు ట్రస్టు ప్రజాసేవచేయడానికి లయన్స్ క్లబ్బుతో సమైక్యంచెందినందుకు డాక్టర్ లక్కరాజు సుబ్బారావు హర్షం ప్రకటించారు. కుటుంబ సంబంధమైన ప్రత్యేక దయువులకు గాను ఈ ట్రస్టు ఒక స్కాలర్‌షిప్ ఇస్తుందని డాక్టర్ సుబ్బారావు చెప్పారు శ్రీ యం. వి. శాస్త్రి పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలలో చదివే వారికి నెలకు 25 రూపాయల నుంచి 250 రూపాయల వరకు ఈ ట్రస్టు విద్యా వేతనాలు ఇస్తుందని చెప్పగా పిఠాపురం మహారాజా వారు స్థాపించిన అనాథ శరణాలయాన్ని లయన్సుక్లబ్బువారు పునరుద్ధరించవలసిందిగా కోరారు.

ప్రతిభ తరపున కాకినాడ రోటరీ క్లబ్బు మాజీ అధ్యక్షులు డాక్టర్ వి. వి. ఎస్. రాజా లయన్సు క్లబ్బును అభినందించారు. రోటరీ క్లబ్బు తరపున క్లబ్బు అధ్యక్షులు. ఆంధ్ర పాలిటెక్నిక్ ప్రిన్సిపాలు శ్రీ సి. బాచి. ఎస్. డి. కర్మ లయన్సును అభినందించారు.

కొత్త అప్పారావు ప్రజాణ లయన్సుక్లబ్బు ఎక్కువ సేవ చేయడానికి అర్థిక సహాయం చేయవలసిందిగా కోరాడు.

లయన్ రఘురామ్ ప్రసంగిస్తూ లయన్స్ అంతర్జాతీయ వంస్థలో 83 లక్షల సభ్యులు ఉన్నారని స్వాతంత్ర్యము, బుద్ధి సూక్ష్మత ఆదర్శంగాగల వంస్థ ప్రపంచములో ఇదొక్కటేనని చెప్పారు. ప్రపంచములో సమైక్యతను పాటించుటకు జాతీయగీతాన్ని క్లబ్బు పరిధిగా ప్రచారం చేయాలని చెప్పారు. ఇటువంటి నియంత్రణ వక్తులు ప్రచారం, ఎన్నికలలో ప్రతి సీటుకు తప్పకుండా తన ఓటును వేసే అలవాటును ప్రోత్సహించడానికి క్లబ్బు ప్రణాళిక సిద్ధాంతాన్నిస్తుంది.

కాకినాడలో లయన్స్‌క్లబ్‌వారు నెలకొల్పినఉచిత వైద్య చికిత్సా కేంద్రానికి డాక్టర్ లక్కరాజు సుబ్బారావు ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి ఫొటో

రాష్ట్రంలో మొదటి పశుగణాభివృద్ధి పాఠశాల

మండపేటలో ప్రారంభం

కాకినాడ, ఆగస్టు 2— తూర్పుగోదావరి జిల్లా మండపేటలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుగణాభివృద్ధి పాఠశాలను నెలకొల్పడానికి నిర్ణయించిందని మండపేట కీలక గ్రామీణ కేంద్రం పశుగణాభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరక్టర్ శ్రీ కె రామారావు మొన్న తెలియజేశారు. ఈ పాఠశాల నెలకొల్పే నిమిత్తం మండపేట రైతులు ఎకరం పొలం విరాళంగా ఇచ్చారు.

ఈ పాఠశాల స్థాపనకై స్థానిక ప్రముఖులు శ్రీ వేగుళ్ళ వీర్రాజు, శ్రీ వల్లూరి వసవరామన్న, మునిసిపల్ వైస్ ఛైర్మన్ శ్రీ యర్రా సుబ్రహ్మణ్యం కృషిచేశారు. ఈ రకం పాఠశాల స్థాపన ఆంధ్రప్రదేశ్‌లో ఇదే ప్రథమం అని తెలియవచ్చింది.

ఈ పాఠశాలలో పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమా కోర్సు పశుగణాభివృద్ధి సైనికాలజీలో శిక్షణ ఇస్తారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ట్రయినింగ్ 1½ నెలలో పూర్తి చేస్తారు అ. బాచిలో ఒక్కొక్క బాచికు 24 మంది విద్యార్థులు వుంటారు. వెటర్నరీ లైన్ స్టాక్ ఇన్‌స్పెక్టర్ ట్రయినింగ్ నెల రోజుల పాటు వుంటుంది. ఇందులో అరు బాచీలు. ఒక్కొక్క బాచికి 24 మంది విద్యార్థులు వుంటారు. డిప్లొమా ఆఫీసర్ల ట్రయినింగ్ 1½ మాసాల పాటు ఇస్తారు.

ప్రభుత్వం ఈ కళాశాలకు ఒక ప్రిన్సిపాల్‌ను, ఒక లెక్చరర్‌ను ఒక అసిస్టెంట్ లెక్చరర్‌ను, సిబ్బందిని నియమించింది. భవనాలు, శిక్షణ పరికరాల నిమిత్తం మొదటి దఫాగా రూ 59. వేల కాంక్షన్ చేసింది.

గొల్లప్రోలులో పశువుల ఆసుపత్రి

సామాన్య రైతుచే నిర్మాణం: కేంద్రమంత్రిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పిఠాపురం, ఆగస్టు 2— పిఠాపురం తాలూకా గొల్లప్రోలు గ్రామంలో కేంద్ర రక్షణశాఖ డిప్యూటీ మంత్రి కిల్లాడి. ఎన్. రాజు ఇటీవల పశువుల ఆసుపత్రికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ ఆసుపత్రిని గొల్లప్రోలు వాస్తవ్యులు శ్రీ రామిశెట్టి చిట్టియ్య తమ తండ్రి సూర్యారావు జ్ఞాపకార్థం కట్టించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ ఎన్. వి. వి. సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. కాపవరపుట్టా శ్రీ రావు భావన్న మాట్లాడుతూ ఒకసామాన్య రైతుశ్రీరామిశెట్టి చిట్టియ్య దీక్షతో ఈ ఆసుపత్రి కట్టించడం చాలా ఆదర్శనీయమని, ఈయన కృషిని ఆదర్శంగా పెట్టుకొని ధనికవర్గం అంతా పేరాశలు ఇచ్చి గ్రామాభివృద్ధికి పాటుపడవలెనని విజ్ఞప్తిచేశారు.

పశుసంవర్ధకశాఖ ప్రాంతీయాధికారి డాక్టర్ వి. గురుమూర్తి చిట్టియ్యను అభినందిస్తూ పశువుల ఆహార ఉత్పత్తికి రైతులందరు కృషిచేయాలన్నారు.

పంచాయతీ ప్రెసిడెంట్ శ్రీ పాము సూర్యారావు కేంద్ర మంత్రి శ్రీ రాజుకు వివరిస్తూ సమర్పిస్తూ తమ గ్రామంలో ఒక ఆసుపత్రి నిర్మించడం అవశ్యకమని విన్నవించారు. చైర్మన్ శ్రీ సత్యనారాణరాజు గొల్లప్రోలు హైస్కూల్ విద్యార్థులు జిల్లాలో వి అవిన్ స్కూళ్ళకంటె అధికంగా స్కూల్ ఫైనల్ పరీక్షలో ఉత్తీర్ణులయినందుకు ప్రధానోపాధ్యాయుని, సిబ్బందిని అభినందించారు.

సభలు

గుంటూరు, ఆగస్టు 2— "స్వతంత్ర భారతంలో బ్రాడ్‌కాస్టింగ్" అనే విషయాన్ని గురించి విజయవాడ రేడియో స్టేషన్ డైరెక్టర్ శ్రీ ప్రతాపకిషన్ రోటరీక్లబ్ సమావేశంలో ఈ నెల నాలుగవ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ప్రసంగిస్తాడు.

* * *

తాడేపల్లిగూడెం, ఆగస్టు 2— ఏడవ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ఇక్కడి శివాలయ భవనంలో శ్రీ పాతూరి మధుసూదనరావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కళా గౌరవ పరిషత్ కార్యవర్గ సమావేశం జరుగుతుంది కార్యదర్శి శ్రీ పెనుపాటి కృష్ణమూర్తి అందరికీ తెలియజేశారు.

పారిశుద్ధ్యం పనివారికి భీమవరంలో కాలనీ

నిర్మాణానికి మునిసిపాలిటీ నిర్ణయం

అక్టోబరు నుంచి కాలేజిలో సాయం తరగతులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) భీమవరం, ఆగస్టు 2—

స్థానిక పురపాలక సంఘంలో గల పారిశుద్ధ్య పనివారికి 25 ఇళ్లతో ఒక కాలనీ కట్టడానికి గునుపూడిలోని భూమిని కొనుగోలుకు అనుమతిస్తూ, రు 18, 750 లు అప్పు మంజూరుచేయవలసిందిగా ప్రభుత్వాన్నికోరుతూ కౌన్సిల్ మొన్న తీర్మానించినది.

పురపాలక సంఘం వారు శ్రీ జి. జగన్నాథరాజు అధ్యక్షతన సమావేశమై పొట్టి శ్రీరాములు మెమోరియల్ బాలికోన్నత పాఠశాలకు రు 1,500ల వ్యయంతో ఒక జీప్ రికార్డు కొనడానికి, ఓపెన్ ఎయిర్ థియేటర్ అలంకరణ నిమిత్తం రు 3000ల కాంక్షన్ చేశారు. మంగళంపల్లి నరసింహం రెస్టహౌస్‌లో సామగ్రి కొనుగోలుకు రు 2 569 లు, అన్ని స్కూళ్ళలోను కుర్చీలు మొదలైన పరికరాలు అరికు చేయడానికి రు 14 500లు మంజూరుచేశారు.

మూసివాడులో తెరవనున్న గ్రంథాలయానికి శ్రీ దంతలూరి నారాయణరాజు పేరు పెట్టడానికి తీర్మానించారు. శ్రీ గాలి వెంకటస్వామినాయుడు, శ్రీ ఏ. వేదాంత రామయ్యను జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి సభ్యులుగా ఎన్నుకున్నారు.

సాయంకాలం కళాశాల

భీమవరంలో సాయంకాలపు కళాశాల నిర్వహించడానికి విశ్వవిద్యాలయం, ప్రభుత్వం నుంచి అనుమతి లభించినది వచ్చే అక్టోబర్ నుంచి దీనిని ప్రారంభించడానికి రత్నం.టి.వి. కాలేజి సంఘంవారు తగు ఏర్పాట్లుచేస్తున్నారు.

శ్రీ కె. వి. రెడ్డి

యువజన సమాఖ్య అసియా శాఖ కార్యదర్శిగా ఎన్నిక

నెల్లూరు, ఆగస్టు 2— ప్రపంచ యువజన సమాఖ్య అసియా శాఖ కార్యదర్శిగా ఎన్నుకొనబడిన సందర్భాన్ని పురస్కరించుకొని తమ వాత యువజన సాంఘిక సేవా సంఘ ఆధ్వర్యంలో జరిగిన ఎ.బి.వి.పి. సభలకు పిల్చి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీయుతులు అనంత కృష్ణవత్సలరెడ్డి, ఎన్. హరిశ్చంద్రరెడ్డి వింతు ఏర్పాటు చేశారు.

శ్రీ ఆర్. ఎల్. రెడ్డి, కె. వి. రెడ్డి అభినందనూ సమదేశ యువకులకు విశేష యువకులకు మధ్య సాంస్కృతిక విజ్ఞానయాదకాశాలు లేకుండా చేసినందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. శ్రీ కె. వి. రెడ్డి ఈ విషయాన్ని భారత ప్రభుత్వ దృష్టికి తెస్తారని అశిస్తున్నామని చెప్పారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ కె. వి. రమణారెడ్డి మాట్లాడుతూ సమర్థతగల యువకులు అడుగుజాడలకు వాస్తవానికి మధ్య సంపూర్ణ సంతుష్టారని. ఈ సమస్య సాంఘిక సంస్థ సమాజంలో వ్యాపించిన ఈ వ్యాధికి వక్రమైన విధానము కనుక్కోవటం దానికి అగాధాన్ని వ్యక్తం చేశారు.

తనకు జరిగిన సన్మానానికి సమాధానం చెప్పుతూ శ్రీ కె. వి. రెడ్డి నెల్లూరు యువకులకు, అభిమానించిన పెద్దలకు కృతజ్ఞత తెలియజేశారు. మానవ బాధ్యతలను స్పష్టపరించిన దృష్ట్యా ప్రపంచంలో అనేకచోట్ల నా మాట తూ మీ సరచిపోవని చెప్పారు.

శ్రీ పట్టిచంద్రి భరద్వాజ్ ఆతిథ్యమిచ్చిన పెద్దలకు కృతజ్ఞత తెల్పుతూ యువజన సాంఘిక కార్యకర్తల సంఘం అవసరాలను వివరించారు తరువాత ఆంధ్రప్రదేశ్ శాఖ శ్రీ అనంత కృష్ణవత్సలరెడ్డి అధ్యక్షులుగాను, శ్రీ పట్టిచంద్రిరెడ్డి కార్యదర్శిగాను ఎన్నికయినారు.

విజయవాడలో తిలక్ వర్ధంతి

విజయవాడ, ఆగస్టు 2— స్థానిక వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో మొన్న తిలక్ వర్ధంతి శ్రీ వల్లపాటి హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ పాతూరి నాగభూషణం స్వాగతం చెప్పారు. శ్రీ నీలం రాజు వెంకటశేషయ్య సభను ప్రారంభించారు.

శ్రీ వణుకూరి వెంకటసుబ్బారావు ఉపన్యసిస్తూ, శ్రీ తిలక్ మహాశయుడు ప్రజాస్వామ్యం "స్వరాజ్యం మన జన్మహక్కు"అని భారతీయులకు చాటిచెప్పారని, స్వరాజ్య సమరంలో అగ్రగణ్యుడని ఆయన ఆశయాలతోనే గాంధి నాయకత్వాన స్వరాజ్యం సిద్ధించినదని అన్నారు.

కాంగ్రెసు ఆఫీసులో

విజయవాడ, ఆగస్టు 2— మొన్న ఉదయం 10 గంటలకు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 45వ వర్ధంతి సి. టి కాంగ్రెసు కార్యాలయం-ఆంధ్రరత్న భవనం భావన్నారాయణ హాలులో శ్రీ జి. ఎన్. రాజు అధ్యక్షతన జరిగింది.

భారత స్వాతంత్ర్యోద్యమంలో శ్రీ తిలక్ చేసిన కృషిని స్మరిస్తూ శ్రీయుతులు కోట సుబ్రహ్మణ్యం, చెన్నుపాటి శేషగిరిరావు, మల్లెల శ్రీరామమూర్తి, గుడివాడ పేర్రాజు బాయన వీరరాఘవశాస్త్రి, గుండు వెంకటేశ్వరరావు, ఏళ్ళ నారాయణమూర్తి, నాగోతు సూర్యనారాయణ వక్తృతలు ప్రసంగించారు.

సిటీ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి రామకోటేశ్వరరావు అధ్యక్షతన వందనములతో సభ ముగిసింది.

మెహర్ బాబా సందేశం: పంజాబ్ ఎం. పి. వివరణ

విజయవాడ, ఆగస్టు 2 — మొన్న స్థానిక "మెహర్ ఎరీనా" లో పార్లమెంట్ సభ్యులు సర్దార్ అమరసింగ్ సైగల్, అవతార్ మెహర్‌బాబా "సత్యప్రేమ" అనే అంశంపై ఉపన్యసిస్తూ 1954 సంవత్సరంలో శ్రీ బాబా మాట్లాడుతూ తానే రాముడు-కృష్ణుడు అని, తానే వారి అవతారాలు దాల్చినవని చెప్పారని తెలిపారు. శ్రీ సైగల్ ఉపన్యాసాన్ని శ్రీ అన్నాప్రగడ లక్ష్మీనారాయణ తర్జుమా చేశారు.

పశారంతంలో శ్రీ మాజేటి రామమోహనరావు సర్దార్ అమరసింగ్ సైగల్‌ను సభకు పరిచయం చేశారు.

వాణిజ్య పరిశ్రమల డైరెక్టర్ పారిశ్రామిక కేంద్ర సందర్శన

పాలకొల్లు, ఆగస్టు 2— విజయవాడ వాణిజ్య పరిశ్రమలశాఖ జాయింటు డైరెక్టరు శ్రీ కె. వి. ఆస్థానా పాలకొల్లు పారిశ్రామిక కేంద్రాన్ని దర్శించారు. పారిశ్రామిక కేంద్ర అభివృద్ధిపనులపట్టులతో వారు అక్కడస్థానం నదలచుకున్న అనేక పరిశ్రమలను గురించి దర్శించి కొన్ని సూచనలుచేశారు. కేంద్రంలో పరిశ్రమలు పెట్టుకున్న యజమానులు అడ్డంకి సాధ్యమైనంత త్వరలో చెల్లించేటట్టు చూడగలనని హామీయిచ్చారు. ఆయన మాజీక్యాంటీను పరిశ్రమను, భారత్ స్పిండిల్ కేక్ వర్క్స్‌ను పరిశీలించి వారు నిర్వహించుతున్న పనిని ప్రశంసించారు. పంపుత్యక్షుడు శ్రీ కె. వి. యన్. యన్. కంఠప్రసాద్ తాము ప్రతిపాదించిన పథకాలు త్వరలో మంజూరుచేయబడుతుందనిగా డైరెక్టరును కోరారు. ఆయన సానుకూల సమాధానం ఏర్పాటు చేయబడింది.

పరిషత్ పోటీలకు 88 నాటికలు, నాటకాలు

"స్క్రిప్ట్ సెలక్షన్" జరిగినట్లు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఆగస్టు 2 — ఆంధ్ర నాటక కళాపరిషత్ నాటక, నాటిక, ప్రత్యేక ఏకపాత్రాభినయ పోటీలు హైదరాబాద్‌లోని "రవీంద్ర భారతి"లో అక్టోబర్ 2.రు నుంచి అయిదవ శేదీవరకు నిర్వహిస్తారు. ఈ పోటీలకు తీసికిందడానికి ప్రముఖ చలనచిత్ర నటి నటులు, దర్శక నిర్మాతలు, తదితర కళాకారులు మద్రాస్, బొంబాయి, కలకత్తా నగరాలనుంచి రాగలరని అనినున్నారు.

ఆంధ్ర నాటక కళా పరిషత్ నిర్వహించే పోటీలలో పాల్గొనడానికి నాటకాలు 79 నాటికలు 70 ప్రత్యేక ఏకపాత్రాభినయ పోటీలు 39 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులలో రాష్ట్రం నలమూలలనుంచేగాక రాష్ట్రేతర ప్రాంతాలనుంచి కూడా వచ్చినవి అయితు వున్నాయి సుదూరములోని తెలుగు పల్లెకళాకారుల బృందాలనుంచికూడా నాటకం దరఖాస్తులు వచ్చినట్లు తెలియవచ్చినది

ఈ సంవత్సరం "స్క్రిప్ట్ సెలక్షన్" అంటూ ఒకటి ప్రవేశపెట్టడంవల్ల వచ్చిన దరఖాస్తులలో "స్క్రిప్టు సెలక్షన్"లో విజయవంతమైన నాటకాలలో 48, నాటికలలో 40 మాత్రమే. మరికొన్ని అర్హతలేని వున్నాయి. నాటకాలు ఒకరు, నాటికలను ఒకరు వేరువేరుగా ప్రాథమిక పరీక్షలుజరిగా ఈనెల అరవతేదీ నుంచి నాటకాలు స్క్రూటినీ, 14 వ తేదీ నుంచి నాటికల స్క్రూటినీ జరపడం ప్రారంభించి సెప్టెంబర్ 11 వ తేదీతో పూర్తిచేస్తారు

ఈసారి ప్రభుత్వ సిబ్బందిలలితకళా కాలేజి విభిగా పాల్గొంటున్నాయి. ఒక్క హైదరాబాద్ నుంచే 36 దరఖాస్తులు పోటీలకు వచ్చాయి

హైదరాబాద్‌లో జరగనున్న ఈ నాటకోత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన ఆహ్వాన సంఘం ఏర్పాటు కావలసినట్లు తెలియవచ్చింది.

కళాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ కాళ వెంకటరామయ్య. కార్యదర్శి శ్రీ కోకవల్లి సుబ్బారావు నాయుడు కార్యక్రమాలను త్వరితగతిన రూపొందిస్తున్నారు.

వివాహ మహోత్సవం

భీమవరం, ఆగస్టు 2.స్థానిక బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ జి ఎన్. రామచంద్రరాజు కుమార్తె సౌభాగ్యవతి శకుంతలకు, శ్రీ వయ్యపరాజు రామకృష్ణరాజుకు మొన్న వైభవంగా వర్తక సంఘం భవనంలో వివాహ మహోత్సవం జరిగినది.

ఆకాశవాణి

బుధవారం, ఆగస్టు 4

[శక 1887 శ్రావణ 13]

విజయవాడ
357.1 మీ [840 కిలో సై]

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని (హైదరాబాద్ నుంచి రిలే). 8.55 మా॥ 8 ముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 చతురంగం, 7.30 బొడ్డపాటి సీతామహాలక్ష్మి : వయోలిన్, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 లలిత సంగీతం (హైదరాబాద్ నుంచి రిలే), 8.30 హైదరాబాద్ వలె, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళావసరాలు (హైదరాబాద్‌నుంచి రిలే), 1.30 లలిత సంగీతం, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రసక్తాంశం, 6.20 హైదరాబాద్ బి వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ బి వలె, 7.30 చిత్రకదంబం, 8.00నాటక(విజయవాడనుంచిరిలే), 8.45 ఈ మానవు పాట, 8.50 విశేష సంగీతం, 8.55 నేటివిశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.45 ప్రా. ఎ. మహారే : సితార్, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి
39.42 మీ [8355 కిలో సై]

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ వలె, 8.00 హైదరాబాద్ ఎ వలె, మ॥ 11.45 వయోలిన్, 12.30 హైదరాబాద్ ఎ వలె, 1.00 ఎస్. రాజశ్యామలం. 2.00 ఎస్. రాజశ్యామలం, సా॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 పిరోజ్ షా మెహతా, 7 45 వార్తాచిత్ర సమీక్ష, 7.55 నిరామ సంగీతం, 8.00 పునర్జన్మ-నాటిక, 8.30 పిల్లలసంగీతం, 8.45 వాద్యబృందం. 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.25 నిరామసంగీతం, 9.45 లలితసంగీతం, 10.00 బొడ్డపాటి సీతామహాలక్ష్మి: వయోలిన్, 10.30 ఆంగ్లంలో వార్తలు 10.35 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ
405.4 మీ [740 కిలో సై]

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 6.55 మా॥ 8 ముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంచేంద్రియం, 7.30 ఎస్. రామకృష్ణరావు, 7.45 వి. ఎ. మహారే : సితార్, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 లలితసంగీతం : ఆకాశవాణి గాయని గాయక బృందం. 8.30 వి. లక్

దక్షిణ వియత్నాంలో గెరిల్లాల విజృంభణ

డానాంగ్, ఇతర కోస్తా నగరాలమధ్య రోడ్డు, రైలు మార్గాల విధ్వంసం

హానోయ్, రాడార్ స్థావరాలపై అమెరికన్ విమానాల దాడి

డానాంగ్, ఆగస్టు 2—

డానాంగ్‌కు ఉత్తర కోస్తా నగరాలతో కలిపే రోడ్డును వియత్ కాంగ్ గెరిల్లాలు నిన్న ధ్వంసం చేశారు. ఈ రోడ్డును తొమ్మిది వేల మంది అమెరికన్ సైనికులు కాపలాకాస్తున్నారు.

ఇక్కడికి 16 మైళ్ళ ఉత్తరంగావున్న రహదారి మార్గంపై గల వంతెనను గెరిల్లాలు కూల్చివేశారు.

ఆ వంతెనవద్దగల సైనిక కేంద్రాలపై గెరిల్లాలు పెద్దఎత్తున కాల్పులు జరిపారని, అయితే వారుత్వ సేవలకు స్వల్పనష్టాలు మాత్రమే కలిగినవని సైగాన్ సైబరాధికారులు తెలియజేశారు.

డానాంగ్‌కు 12 మైళ్ళ దక్షిణంగావున్న తుదాన్ నదిపై గల వంతెనను మొన్న కూల్చివేశారు.

డానాంగ్‌కు ప్రస్తుతం హ్యూ, టామ్‌కి కాంగ్‌కై వచ్చిన్నాంతుంచి రోడ్డు వంటిదారి ఏమీలేవు. డానాంగ్‌కు, ఇతర అమెరికన్ సైనిక స్థావరాలకు మధ్యగల రోడ్డు వంతెనకూడా గెరిల్లాలు విచ్ఛిన్నం చేశారు.

వియత్నాం సైనిక ఇంజనీర్లు ఈవంతెన మరమ్మతులకు కృషిచేస్తున్నారు.

హానోయ్ రాడార్ కేంద్రాలపై అమెరికన్ బాంబర్ల దాడి

తొమ్మిది అమెరికన్ యుద్ధవిమానాలు నిన్న ఉత్తర వియత్నాంలోని రాడార్ కేంద్రాలపై రెండుసార్లు దాడిచేసినవి.

హానోయికు దక్షిణంగా రెండువందల కిలో మీటర్ల దూరంలో ఈ దాడులు జరిగినట్లు అమెరికా అధికారులు తెలియజేశారు. శనివారం నాడు ఉత్తర వియత్నాంపై అమెరికన్ విమానాలు 31 సార్లు దాడులు జరిపినవి.

భద్రతా సంఘం సభ్యుల ఇష్టాగోష్ఠి చర్చలు

న్యూయార్క్, ఆగస్టు 2 — వియత్నాం సమస్యను సంప్రతింపుల ద్వారా పరిష్కరించడం సాధ్యమా కాదా అన్న విషయాన్ని నిర్ణయించే నిమిత్తం భద్రతా సంఘం శాశ్వత సభ్యులకూడా అడ్డ దేశాల ఇష్టాగోష్ఠి చర్చలు ప్రారంభిస్తాయి.

వియత్నాం సమస్యపై భద్రతా సంఘం తర్వ మందికి దారితీస్తుందా చెడుకు దారితీస్తుందా అన్న విషయాన్ని గురించి ఉదేశాలు. బొలీవియా, బల్గేరియా, జోర్డాన్, నులేషియా, నెదర్లాండ్స్ అభిప్రాయపడినవి.

శాస్త్రి, టిటోల వైఖరి

లండన్, ఆగస్టు 2— వియత్నాం కాంతి పాదనకు అరిచ దేశాలు చొరవ తీసుకోవాలని యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో, భారత ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి కోరుతున్నారని జాన్సన్ ప్రత్యేకదూత అవెరెల్ హారిమన్ విన్న ఇక్కడ చెప్పారు:

ప్రెసిడెంట్ టిటోతో రెండుసార్లు సమావేశమైనప్పుడు ఆయన వియత్నాం సమస్యను గురించి ఎత్తించినట్లు ఆశ్చర్యపడుతున్నది.

తాను ఈరోజు వాషింగ్టన్ వెళ్ళేలోగా ప్రధాని బల్వన్, ఎదేశంగ మంత్రి స్థానాలను తమ కలుసుకోవాలన్న ఆశాభావాన్ని హారిమన్ వెలిబుచ్చారు.

ప్రెసిడెంట్ నాసర్‌కు శాస్త్రి, టిటోల విజ్ఞప్తి

కయిరో, ఆగస్టు 2— వియత్నాం సమస్య పరిష్కారానికి హానోయ్, పెకింగ్‌లు కయిరో, ఆగస్టు 2— వియత్నాం సమస్య పరిష్కారానికి హానోయ్, పెకింగ్‌లు సరతులను తెలుసుకొన వలసిందిగా ప్రెసిడెంట్ నాసర్‌ను టిటో, ప్రధాని శాస్త్రి కోరినట్లు "అల్ అహ్రామ్" పత్రిక నిన్న ప్రచురించింది.

శ్రీ శాస్త్రి స్వదేశం తిరిగి వెళుతూ ఇక్కడ ఆగినప్పుడు తనను కలుసుకొన్న అరబ్ రిపబ్లిక్ ఉప ప్రధాని మహమ్మద్ సాబీ ద్వారా ఈ మేరకు నాసర్‌కు ఒక లేఖ వంపినట్లు ఆ పత్రిక వెల్లడించింది.

రిపబ్లికన్ నాయకునిపై జాన్సన్ ఆరోపణ

వియత్నాం సమస్యపై తాను చర్చలు జరిపిన ఒక ప్రముఖ రిపబ్లికన్ నాయకుడు తన అనుమతిలేకుండా పంచదాయాలను ఉల్లంఘించి వియత్నాంకు వంపించిన సమాచారాన్ని వెల్లడించారని ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న ఆరోపించారు.

జాన్సన్ సిటీలో పత్రికల వారితో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని చెప్పారు. కాని ఆ నాయకుని పేరు వెల్లడించలేదు.

జులైలో 69 అమెరికన్ విమానాల కూల్చివేత

హానోయ్, ఆగస్టు 2—ఉత్తర వియత్నాం వాయుదళాలు, ప్రజల జులై నెలలో 69 విమానాలను కూల్చివేసినట్లు ఎవరైనా వార్తా సంస్థ తెలియజేసింది. ఈ సందర్భంలో అందులో అమెరికన్ పైలట్లనుకూడా పట్టుకున్నారు.

చైనా, బర్మాల వైఖరి

రంగూన్, ఆగస్టు 2— తమ సమస్యలు తమ పరిష్కరించుకోవడానికి, తమ భవిష్యత్తును నిర్ణయించుకోవడానికి, తమ భవిష్యత్తును నిర్ణయించుకోవడానికి వియత్నాం ప్రజలకు పూర్తి స్వేచ్ఛ నిచ్చిన పక్షంలో వియత్నాంలో శాంతి నెలకొల్పడం సాధ్యమని బర్మా విప్లవ సమితి అధ్యక్షుడు నెవిన్ చైనా పర్యటన ముగిసిన సందర్భంలో వెలువడిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

అగ్నేయాసియాలో పరిస్థితి నానాటికి విషమిస్తున్నందుకు రెండు దేశాలు ఆందోళన చెందుతున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

చైనీస్ సైనికాధికారి హెచ్చరిక

ఉత్తర వియత్నాంపైన, చైనా సమీపంలోని అమెరికా బాంబులు వేయడంవల్ల పెద్దయుద్ధం తప్పని సూచనలు కనపడుతున్నవని చైనా వ్యవహారాల జనరల్ లి జూ-ఎంగ్ అన్నారు.

చైనాపై అమెరికా యుద్ధాన్ని రుద్దినపక్షంలో చైనా ప్రజలు, ప్రజా విమోచన సైన్యం తుదకంటా పోరాడగలరని ఆయన హెచ్చరించారు.

వియత్నాం ప్రజల కోరిన పక్షంలో పోరాడ్యం చేసుకోవడానికి చైనాసైన్యం సిద్ధంగా వున్నదని హానోయ్‌లోని చైనా దౌత్య కార్యాలయంలోని సైనిక విభాగం నిన్న తెలియజేసింది.

ఆగస్టు రెండవ తేదీనుంచి ఆంధ్రలో ప్రారంభం కాగల కిలెర్లర్ల మహాసభలో వ్యవసాయం, పరిశ్రమలను గురించి ప్రధానంగా చర్చిస్తారు.

బెల్‌గ్రేడ్‌లో ప్రధాని శాస్త్రి యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటోతో చర్చలు జరుపుతున్నప్పటి చిత్రం

ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రికి బెల్‌గ్రేడ్ మేయర్ గౌరవ పౌరసత్వ ప్రదానం చేస్తున్నప్పటి ఫొటో

కచ్ ఒప్పందంపై ప్రతిపక్షాల విమర్శ

భారత ప్రయోజనాలకు అది వ్యతిరేకమని ఢిల్లీలో అఖిలపక్ష సభ తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

రాన్ ఆఫ్ కచ్‌పై కుదుర్చుకున్న ఇండో-పాక్ ఒప్పందాన్ని వ్యతిరేకించవలసిందిగా సంయుక్త సోషలిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ్ నారాయణ్ నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో విజ్ఞప్తి చేశారు.

కచ్ ఒప్పందానికి నిరసనగా దేశవ్యాప్తంగా హర్తాళ్లు, బహిరంగసభలు జరపాలన్న ఉద్యమంలో భాగంగా ఈ బహిరంగ సభ ఏర్పాటు చేశారు.

ఈ సభలో జనసంఘం నాయకుడు శ్రీ హరిదయాళ్‌దేవ్, అకాలీ నాయకుడు ఐజి జగదేవ్‌సింగ్, పార్వర్డ్ బ్లాక్ నాయకుడు శ్రీ హరిశ్వరూప్ శర్మ, శ్రీ లక్ష్మీ నారాయణ్ (రిపబ్లికన్ పార్టీ) లు ప్రసంగించారు.

కచ్ ఒప్పందం ప్రజాస్వామ్యానికి కీడని అందువల్ల దీనిని తిరస్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ బహిరంగ సభలో తీర్మానించారు.

ఈ ఒప్పందం ఫలితంగా భారత భూభాగానికి చెందిన ఏప్రాంతమైనా పాకిస్తాన్‌కు అప్పగించడం జరిగితే దేశంలో తీవ్ర పరిణామాలు జరగవని పై తీర్మానంలో హెచ్చరించారు.

రెండు దేశాలు కలసి సమాన్యగా నిర్ణయించడమో, లేక యుద్ధానికి తలపడడమో ఈ రెండు మార్గాలు ఇండియా, పాకిస్తాన్ల మధ్య కలవని తీర్మానంలో పేర్కొన్నారు.

అనవసర ఖర్చులను తగ్గించి, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తులు పెరగడానికి తగు దర్యాప్తు గైకొనాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ నెలలోను, వచ్చే నెలలోను దేశంలోని అనేక ప్రాంతాలలో ఆర్థిక పరిస్థితి తీవ్రత వచ్చునని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రభుత్వం ప్రస్తుతం అమలు పరిచిన వ్యతిరేకత, విదేశాంగ విధానాలను వ్యతిరేకిస్తున్నట్లు సమ్మెలు, ప్రదర్శనలద్వారా వ్యక్తం చేయాలని ఈ తీర్మానంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

14 మంది ఎస్. ఎస్. పి. కార్యకర్తల అరెస్టు

కాన్ ఆఫ్ కచ్ ఒప్పందానికి నిరసనగా ఎస్. ఎస్. పి. నిన్న ఇక్కడ జరిగిన ఆందోళన సందర్భంలో పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ భవిక్‌లాల్ మండల్‌తో సహా 14 మంది ఎస్. ఎస్. పి. కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

ఎస్. ఎస్ పి. మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ్‌నారాయణ్, ఢిల్లీ రాష్ట్రశాఖ సంయుక్త కార్యదర్శి మిస్ సరస్వతి అమ్మాల్, రాష్ట్రశాఖ అధ్యక్షురాలు మిస్ రోమమిత్రలను పోలీసులు తమ కస్టడీలోకి తీసుకుని తర్వాత విడుదల చేశారు.

నిన్న ఉదయం ఎస్. ఎస్. పి. కార్యకర్తలు ప్రదర్శనతో ఊరేగింపు జరిపారు. కచ్ ఒప్పందానికి నిరసనగా సమ్మె చేయవలసిందిగా ఈ కార్యకర్తలు టాక్సీ, టాంగా డ్రయివర్లకు, దుకాణదారులకు విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీలోకాదు తలపెట్టిన సమ్మె పాక్షికంగా విజయవంతమైనదని ఎస్. ఎస్. పి. వర్గాలవారు చెప్పారు.

బికనీర్, కోటాలలో హర్తాల్

కచ్ ఒప్పందానికి నిరసనగా

జైపూర్, ఆగస్టు 2— పాకిస్తాన్‌తో చేసుకున్న కచ్ ఒప్పందానికి నిరసనగా నిన్నసంయుక్త సోషలిస్టుపార్టీ వారు బికనీర్, కోటాలలో జరిగించిన బహిరంగ సభలు జరిపారని ఇక్కడికు వార్తలందాయి.

బికనీర్‌లో ఒక ప్రతినిధివర్గం కలెక్టరును కలుసుకొని మెమొరాండాన్ని సమర్పించింది. కోటాలో కూడా హర్తాల్ జరిగింది.

కచ్ ఒప్పందంపై నిరసన తెలపడానికి నగరంలో ఒక బహిరంగ సభ జరిగింది.

జాతిగౌరవానికి భంగకరమని బీహారు జనసంఘం నాయకుని ఆరోపణ

పాట్నా (బీహార్), ఆగస్టు 2— కాంగ్రెసు ప్రభుత్వం అవసరమున్న పరిస్థితులలో ఆత్మగౌరవ ప్రతిష్ఠలకు భంగకరంగా వ్యవహరించిందని జనసంఘం బీహార్ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ మొన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో విమర్శించారు.

కచ్ ఒప్పందాన్ని అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు నివేదించడానికి ఇండియా అంగీకరించడం అనుచితమని ఆయన చెప్పారు.

కాంగ్రెసు నాయకులలో స్వార్థచింత తప్ప దేశభక్తి లేదని శ్రీ దేశముఖ్ ఆరోపించారు. కేరళలో 14 మంది ఎస్. ఎస్. పి. కార్యకర్తలు అరెస్టు చేశారు.

కేరళలో ప్రజాప్రభుత్వ పునరుద్ధరణ సమస్య

గవర్నర్ శ్రీ జైన్ వివరణ

తిరువేంద్రం, ఆగస్టు 2 — ప్రెసిడెంట్ పాలన ప్రజాప్రభుత్వానికి ప్రత్యామ్నాయం కాదని, కేరళలో ఎంత త్వరలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని పునరుద్ధరిస్తే మేలు అంత సంతోషించగలనని గవర్నర్ శ్రీ ఎ. సి. జైన్ నేడిక్కడ చెప్పారు.

అయితే మధ్యంతర మంత్రివర్గ నిర్మాణానికి అనువైన పరిస్థితులను సృష్టించడం రాజకీయ పక్షాలపై ఆధారపడి వుంటుంది. అట్టి పరిస్థితిని కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వాధినేతగా తన హోదాకు అనుగుణంగా రాజకీయ పక్షాలకు తోడ్పడగలనని శ్రీ జైన్ స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రెసిడెంట్ పాలనకింద ప్రజాభిమతానికి అనుగుణంగా పరిపాలన నిర్వహించే భాధ్యత తనదేనని శ్రీ జైన్ అన్నారు.

దివంగత నిర్యాణం రేవన్‌ను అడుగుమంచి ఎనిమిది బొప్పులకు పెంచాలని కేంద్రంపై తాను ఒత్తిడి తేస్తున్నానని ఆయన చెప్పారు.

రేవన్ హెచ్చించడం సాధ్యం కాకపోతే దక్షిణ ఆహార మండలాన్ని పునరుద్ధరించి నియంత్రణ ఎత్తివేయకుండా కాపాడడానికి అవకాశం కల్పించడం తప్ప మార్గాంతరంలేదని ఆయన అన్నారు.

ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరించరాదని వున్నదని ఆయన తెలిపారు.

జనసంఘం అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్‌వ్యాస్‌కు రు. 22 వేల పర్సు

అల్వార్, ఆగస్టు 2— అఖిల భారత జనసంఘం అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్‌వ్యాస్‌కు మొన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో 22,221 రూపాయల పర్సు బహూకరించారు.

ఈ సొమ్మును శ్రీ వ్యాస్ విదర్భ జనసంఘం కార్యదర్శికి వెంటనే సమర్పించారు.

యూరోపియన్ సోషలిస్టు నాయకుల ఆందోళన

హార్స్‌హోల్మ్ (స్వీడన్), ఆగస్టు 2— నిన్నటితో ఇక్కడ ముగిసిన యూరోపియన్ సోషలిస్టు నాయకుల మహాసభ వియత్నాం పరిస్థితిపై ఆందోళన వెలిబుచ్చింది.

దక్షిణ జనసంఘం బీహార్ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ మొన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో విమర్శించారు.

కచ్ ఒప్పందాన్ని అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు నివేదించడానికి ఇండియా అంగీకరించడం అనుచితమని ఆయన చెప్పారు.

కాంగ్రెసు నాయకులలో స్వార్థచింత తప్ప దేశభక్తి లేదని శ్రీ దేశముఖ్ ఆరోపించారు. కేరళ లో ఆరుగురు ఎస్. ఎస్. పి. కార్యకర్తలు అరెస్టు చేశారు.

క్రీడాభిరామం

హైదరాబాద్ క్రికెట్ పోటీలు:

ఏ. పి. పి. జట్టుపై ఎమ్. సి. సి. విజయం

—శ్రీరామ్‌చే సెంచరీ

హైదరాబాద్, ఆగస్టు —2

నిన్న ఇక్కడ జరిగిన 'ఏ' డివిజన్ క్రికెట్ లీగ్ పోటీలో మారేడుపల్లి క్రికెట్ క్లబ్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టుపై విజయాన్ని సాధించింది.

రంజీట్రాఫీ మాజీఆటగాడు శ్రీరామ్ మంచి నైపుణ్యంగా ఆడి సెంచరీ చేయడంతో ఏ పి జట్టుపై ఎం. సి. సి. జట్టు సునాయాసంగా గెలుపొందింది.

శ్రీరాం 11 బౌండరీలతో సహా 102 పరుగులు చేశాడు. కృపాల్‌సింగ్ మరో 51 పరుగులు చేశాడు. తరువాత వీరిద్దరు కలిసి మూడవ వికెట్టుకో 118 పరుగులు చేశారు.

మారేడుపల్లి క్రికెట్ క్లబ్ జట్టు 45 ఓవర్స్‌లో 7 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది.

నిన్న జరిగిన మ్యాచ్‌ల ఫలితాలు: కింగ్‌కాస్టైదానం, బి ఎం కాలేజి జట్టు ఎస్. యు. సి. జట్టుపై ఓడించింది. బి ఎం కాలేజి జట్టులోని నరేందర్ పటేల్ 33 పరుగులకు 25 వికెట్లు సాధించాడు. యిందు వికెట్ల నష్టానికి 48. సుధాకర్ అయితు వికెట్ల నష్టానికి 37 పరుగులు చేశారు. మొత్తం 136 పరుగులు.

ఎస్. యు సి జట్టులోని కాజా నాయగు వికెట్ల నష్టానికి 26 ఆరిఫ్ అజాజ్ మూడు వికెట్ల నష్టానికి 13 నరేందర్ పటేల్ రెండు వికెట్ల నష్టానికి 16 పరుగులు చేసి, మొత్తం 69 పరుగులు చేశారు.

ఎలిగాండ్ వద్ద: గగన్ మహాల్ జట్టు ఎస్. బి. హెచ్ జట్టుపై ఓడిపోయింది.

ఎస్ బి హెచ్ జట్టులోని వీరేందర్ 60 పరుగులు మహేంద్రకుమార్ 40 పరుగులు చేశారు. ఎస్. బి. హెచ్ జట్టు 1 వికెట్ నష్టానికి 110 పరుగులు చేసింది.

గగన్‌మహల్ జట్టు 103 పరుగులుచేసి ఓటమి పొందింది. ఉస్మానియా యూనివర్శిటీవద్ద: ఉస్మానియా "ఏ" జట్టు 45 ఓవర్స్‌లో నాలుగు వికెట్ల నష్టానికి 158 పరుగులు కొట్టింది. స్టేషన్‌వర్కీస్ జట్టుపై ఓడిపోయింది. స్టేషన్ వర్క్సెస్ జట్టు అయితు వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది.

స్టేషన్ వర్క్సెస్ జట్టులోని మనోహర్ శర్మ 78, ప్రేమకుమార్ 32, హబీబ్‌ఖాన్ రెండు వికెట్ల నష్టానికి 70, జయవంత్ రెండు వికెట్ల నష్టానికి 50 పరుగులు చేశారు.

బి ఎం కాలేజివద్ద: దక్కన్ బ్లూస్ జట్టు హెచ్. యు. సి. సి. జట్టును ఓడించింది.

దక్కన్ బ్లూస్ జట్టులోని జయంతి లాల్ 32, రామ్ ప్రసాద్ 37 విశ్వనాథ్ అరు వికెట్ల నష్టానికి 62. సనాయల్లా మూడు వికెట్ల నష్టానికి 35 పరుగులు చేశారు. మొత్తం 122.

హెచ్. యు సి సి. జట్టులోని గులామ్ అహ్మద్ 28, మోహన్‌సింగ్ నాలుగు వికెట్ల నష్టానికి 17. మోహన్ మూడు వికెట్ల నష్టానికి 19 పరుగులు చేశారు.

హెచ్. యు. సి సి జట్టు మొత్తం 72 పరుగులు మాత్రమే చేసింది.

దక్షిణ భారత బాడ్మింటన్ పోటీలు

12వ తేదీ నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 2— దక్షిణ దక్షిణ భారత బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 12 వ తేదీ నుంచి ఇక్కడ జరుగుతాయని నిన్న ప్రకటించారు.

వచ్చే అక్టోబర్ నెలలో లక్నోలో జరిగే అఖిలభారత బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే ఇండియా జట్టును క్రీడాకారులను ఎన్నిక చేయడానికి హైదరాబాద్‌లో జరిగే పోటీలను, సెంట్రల్ టోర్నమెంట్స్ - భారత బ్యాడ్మింటన్ సంఘం పరిగణిస్తుంది.

ప్రతిభ ప్రాతిపదికపై క్రీడాకారులను ఈ పోటీలలో ఎన్నిక చేస్తారని ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ అహ్మద్ హుసైన్ తెలియజేశారు.

హైదరాబాద్, టోర్నమెంట్స్‌లో ఈక్రీడాకారులు పాల్గొంటారు.

జాతీయ ఛాంపియన్ మనీష్ గోయల్, దీపుఘోష్ ఎస్. ఎస్. పి. విజేత, సి. రాజాన్, విక్రమభట్, పి ఎం షేక్, పి. ఎల్ దేవాన్, ఓ. ఎస్. వాల్వా దినేష్‌ఖన్నా పతిష్ఠటియా, పి. డి. సిమోన్, అర్ దేవకీనన్, డేవ్.

మహిళలు: కుమారి మీనాక్షి (జాతీయ ఛాంపియన్) కుమారి పద్మావతి అప్పా కుమారి సుశీల్ అప్పా, కుమారి దమయంతి పటేకార్

చతుర్థ ప్రణాళికను సప్తవర్ష ప్రణాళికగా రూపొందించాలని టాటా ఇనుము, ఉక్కు సంస్థ చైర్మన్ జె. ఆర్. డి. టాటా 31 వ తేదీన బొంబాయిలో చెప్పాడు.

కటక్‌లో జాతీయ జూనియర్ ఫుట్‌బాల్ పోటీల

ఆంధ్రప్రదేశ్ జట్టుకు శిక్షణశిబిరం ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 2— కటక్‌లో ఈ నెల 20 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే జూనియర్ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ XI జట్టు కూడా పాల్గొంటుంది.

ఈ పోటీకై [illegible] కాకినాడ మైదానంలో [illegible] ఓ శిక్షణా శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. [illegible] మంచి మూడవవారాలు జరుగుతుంది. మొత్తం 18 మంది క్రీడాకారులు శిక్షణ శిబిరంలో ప్రస్తుతం శిక్షణపొందుతున్నారు.

ఎస్. బి ఎస్ కోచ్ శ్రీ ఎస్ కరీముద్దీన్ నవాబ్, శిక్షణ శిబిరంలో చీఫ్ [illegible] వున్నారు.

అమెరికా జోడేవిస్ కప్ టెన్నిస్ టోర్నమెంట్స్

మెక్సికోపై అమెరికా ఆధిక్యం

డల్లాస్ (టెక్సాస్), ఆగస్టు 2— ఇక్కడ నిన్న ప్రారంభమయిన అమెరికన్ జోన్ డేవిస్ కప్ టెన్నిస్ ఫైనల్‌లో మెక్సికో జట్టుపై అమెరికా జట్టు 2.0 స్కోరుతో ఆధిక్యం వహించింది.

అమెరికా ప్రో ఆర్థర్, 6.2 6.3, 9.7 స్కోరుతో మెక్సికోకు చెందిన రామోస్ అనునాను ఓడించాడు.

అమెరికా జట్టులో సుప్రసిద్ధ ఆటగాడు డెన్నిస్ రాడ్‌వన్, ఆంటోనియో పాలాసియస్ 6.2, 6.3, 6.2 పాయింట్ల తేడాతో ఓడించారు.

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు2 —

వెండి 1 కిలో గ్రా	291.00
10 గ్రా	3.00

నిత్యం ధరలు

వంటనూనె (కిచిడి) 100 కిలో గ్రా	74.00
పప్పుకట్టు	63.00

నిత్యం ధరలు

అప్పుకు 75 కిలో గ్రా	29.25
వంటనూనె (కిచిడి)	34.50

అపరాలు

కందులు 100 కిలో గ్రా	78.00
మినుములు	82.00
పెసలు	82.00
శనగలు	119.56
వేరుశనగకాయ	95.65
వేరుశనగ పప్పు	135.00
వేరుశనగ నూనె	283.50

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	290.00
పాతవి	370.00
పాలకొల్లులో కొత్తవి	280.00
పాతవి	345.00
అమలాపురం పాతవి	345.00
.. కొత్తవి	270.00

మద్రాస్‌లో కలంకారీ, తోలు బొమ్మల తయారీలో శిక్షణ

దరఖాస్తులకై ప్రకటన

మద్రాసు, ఆగస్టు 2— కోరా కలంకారీ అభివృద్ధి, శిక్షణ కేంద్రం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కోడూరు రామమూర్తి ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"కలంకారీ అద్దకం, తోలు బొమ్మల తయారీలో శిక్షణ నిర్వహించడానికి మద్రాసులో ఒక కేంద్రం స్థాపించబడింది. ఈ కేంద్రం శిక్షణకు ఆసక్తి ఎరిగిన ఇద్దరు అభ్యర్థులు [illegible] వుంది. పురుషులైనా స్త్రీలైనా దరఖాస్తులు పంపవచ్చు. అభ్యర్థుల వయస్సు 25-30 సంవత్సరాల లోపు వుండాలి. [illegible] వారికి ఆసక్తివుంది శిక్షణానంతరం [illegible] వ్యాపారం చేయడానికి అభ్యర్థులు సిద్ధంగా వుండాలి. శిక్షణ రెండేళ్ళు.

శిక్షణకాలంలో అభ్యర్థులకు నెలకు సూమారుపాయల స్టైపెండ్ ఇవ్వబడుతుంది. అంశేకార, వారి స్టేషన్‌నుంచి మద్రాస్ స్టేషన్‌వరకు మూడవ తరగతి రైలుఛార్జీ కూడా యివ్వబడుతుంది. అభ్యర్థులు మూడవ పారం కాని, దానికి తుల్యమైన పరీక్షలోకాని ఉత్తీర్ణులై వుండాలి.

దరఖాస్తులను కోరాకలంకారీ అభివృద్ధి శిక్షణ కేంద్రం, 21.ఏ. ఓల్డ్ రోడ్డు, మద్రాసు.10 "కి పంపాలి"

కృష్ణా, గోదావరి జిల్లా రైతు సోదరులకు

పాడీ-యకు ఆర్గానిక్ మెన్యూరు కొరకు మాకు అడ్వాన్సులు పంపవద్దు. సరుకు లేదు. D.P. రామచంద్రరావు, శ్రీనివాస ఫెర్టిలైజర్సు, పామర్రు. కృష్ణా జిల్లా వారిని విచారించిన అన్ని వివరములు తెలియజేయును. ఆర్. సీతారామయ్య & కో

P. B. No. 382 విజయవాడ - 2.

"అల్లోపతి వైద్యుల రిజిస్ట్రేషను"

మీరు అల్లోపతి వైద్యము చేస్తున్నారా?

అయితే మీ పేరు "ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ & రిజిస్ట్రేషను బోర్డు" లో రిజిస్టరు చేయించుకోండి. అప్లికేషను ఫారము, నియమావళికి రూ. 5/- పోస్టల్ ఆర్డరు పంపితే పంపబడును.

—: వివరములకు :—

శ్రీ రామకృష్ణ మెడికల్ బోర్డు

హైదరాబాదు-7.

ఫోన్ : 35634.

Printed and Published by K. L. N. Prasad at Andhra Pradesh Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswara Rao.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

(పార్లమెంటు చట్టంకింద స్థాపించబడినది)

యూనిట్లు కొనండి

ఇప్పుడు యూనిట్‌కు 10.15 రూపాయల చొప్పున అమ్మబడుచున్నవి.

ఆఖరి ఆదాయ పంపిణీ: సంవత్సరానికి 6.10 శాతము. భారతదేశంలో నివసిస్తున్న వారికి యూనిట్లద్వారా వచ్చే ఆదాయము రు. 1,000 దాకా ఆదాయపు పన్ను లేదు. పైగా అది 'సంపాదిత ఆదాయం'గా భావించబడుతుంది.

యూనిట్లు దేశమంతటా ప్రముఖ బ్యాంకుల బ్రాంచ్‌లలో లభిస్తాయి.

ఇంకా వివరాలకొరకు సంప్రదించండి:

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

హెడ్ ఆఫీసు: బొంబాయి— బాంబే లైఫ్ బిల్డింగ్, 45 వీరనారిమన్‌రోడ్ పోస్టు బాక్సు నెం. 2000.

బ్రాంచాఫీసులు: కలకత్తా - రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనెక్స్, 13, నేతాజీ సుభాస్ రోడ్, పోస్టు బాక్సు నెం. 552.

మద్రాసు: రిజర్వ్ బ్యాంక్ బిల్డింగ్, పోర్టుట్రస్టు, పారి కరి రోడ్.

DA 65/204